TGTEL/26/A0320




# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

సోమవారం జనవరి 26, 2026 | సంపుటి :01 | సంచిక :11 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా కు భారత సైనిక పురస్కారం అశోక చక్ర ను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 26న దిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం శుక్లాకు ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. పేజీ 2లో ▶

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ



వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు."వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. పేజీ 2లో ▶

# అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు



- వర్షపాతం తక్కువగా ఉన్నా, నిరాశ చెందకుండా స్థానిక ప్రజలే స్వయంగా 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించుకోవడం ఒక గొప్ప పాఠం.
- పర్యావరణ హితంగా 7 వేలకు పైగా మొక్కలు నాటడం ద్వారా వారు రాబోయే తరాలకు మంచి పునాది వేస్తున్నారు.
- మన స్టార్టప్‌లు, పరిశ్రమలు కేవలం వస్తువులను తయారు చేయడం మాత్రమే కాకుండా, 'నాణ్యత'లో ప్రపంచానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని ప్రధాని పిలుపునిచ్చారు.
- వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఇలా ఏ రంగమైనా "Zero Defect" లక్ష్యంగా ఉండాలని సూచించారు.

2లో

# సింహం సింగిల్‌గా వస్తోంది!

- » కామన్ సింబల్‌తో బల్దియా బరిలోకి దిగుతున్న కవిత!
- » ఫార్వార్డ్ బ్లాక్ పార్టీతో చర్చలు సఫలం..!!
- » ప్రకటనే తరువాయి..
- » ఇక సమరమే మిగిలుంది..!
- » కింగ్ మేకర్‌గా నిలిచే ప్రయత్నం..!!
- » సత్తా చాటేందుకు సరైన నిర్ణయం..



గున్నాల అనిల్ రెడ్డి భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి

మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జాగృతి వ్యవస్థాపకురాలు కవిత డిసిషన్ పై జాగృతిలో కొత్త ఊపు నెలకొంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో యుద్ధానికి సై అంటుంది ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి తల వగేది లేదు, తల వంచేది లేదు, సింహం సింగిల్గానే పోటీ చేస్తుంది. అనే ప్రచారం తెలంగాణ రాష్ట్రంలో ఉవ్వెత్తున ప్రచారం నెలకొంది . ఒకవేళ కవిత మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే ఎవరికి నష్టం... ఎవరికి లాభం.. . ! అనే కోణాల్లో రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ప్రధానంగా టిఆర్ఎస్ పార్టీకి అత్యధిక నష్టం వాటిల్లే అవకాశం మెండుగాని ఉందని వాదనలు కూడా వెలువెత్తుతున్నాయి. కవిత మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తే తన బలం ఏమిటో కూడా ఆయా పార్టీలకు కవితకు అర్థమయ్యే అవకాశాలు లేకపోలేదు... గుర్తు కూడా సింహం గుర్తుని తీసుకునే అవకాశాలు ఉన్నాయని చర్చలు పార్టీలో జరిగినట్లు తెలుస్తోంది... ఎన్నికల అధికారులు సింహం గుర్తు ఇస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.. వేచి చూడాలి.. ఒకవేళ సింహం గుర్తు వస్తే ఆమెకు కలిసి వచ్చే అంశం అని చెప్పవచ్చు. సింహం గుర్తు ప్రతి ఒక్కరికి నానుడి.. మున్సిపల్ ఎన్నికల్ల బరిలో దిగబోతున్నామని సంకేతాలు రావడంతో ఆ పార్టీలో నాయకులు కార్యకర్తలకు ఇది కలిసి వచ్చే అవకాశాలతో జోష్‌లో ఉన్నరు యువత, మహిళలు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సంకేతాలు మరింత పార్టీ బలోపేతానికి శ్రీకరమని కార్యకర్తలు నాయకులు సంకేతాలు ఇస్తున్నారు. ఇదే జరిగితే రాష్ట్రంలో జాగృతి పార్టీ బలమైన పార్టీగా విస్తృతంగా బలోపేతం కావడం ఖాయమని వివిధ మేధావులు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ జాగృతి పార్టీ అధికారికంగా ప్రకటించి మున్సిపల్ ఎన్నికల్ల బరిలో నిలుచుంటే ఇదే సరైన సమయమని భావిస్తున్నారు. ఆ పార్టీకి కలిసివచ్చే అవకాశం గా ఉంది. గత పార్టీల తప్పిదలు, ప్రస్తుత పార్టీ వ్యవహార శైలి బెరేజ్ వేసుకొని ప్రజలను మమేకం చేసుకుని ముందుకు వెళితే ఇతర పార్టీలకు గడ్డు కాలమే అనే ఆరోపణలు ఉన్నాయి ఆమె కింగ్ మేకర్‌గా మారే అవకాశం ఉంది.

## నిజరూపం తేజోమయం..

### అరసవల్లిలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



ఆదిత్య క్షత్రం వెలిగిపోయింది.. విశ్వకోటికి వెలుగునిచ్చే దినకరుడి పండగ మొదలైంది. అరసవల్లిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఓ వైపు సూర్యజయంతి.. మరోవైపు ఆదివారం.. ఈ పర్వదినాన ఆదినారాయణుడి నిజరూపాన్ని చూసి తరించేందుకు భక్తజనం పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం రాత్రి 9 గంటల నుంచే క్యూలైన్లలో నిరీక్షంచారు.

పేజీ 2లో ▶



## సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు



- నిబంధనల మార్పు: 2025 మే నెలలో తీసుకొచ్చిన 'సైట్ విజిట్ సర్టిఫికెట్ల నిబంధన కేవలం ముఖ్యమంత్రి బంధువులకు (సృజన్ రెడ్డి, శోధా కన్‌స్ట్రక్షన్) లబ్ధి చేకూర్చడానికేనని హరీశ్‌రావు ఆరోపించారు.
- పక్షపాతం: కావాల్సిన కంపెనీలకే సర్టిఫికెట్లు ఇస్తూ, జీసీసీ , మహాలక్ష్మ వంటి ఇతర కంపెనీలను టెండర్ల ప్రక్రియ నుంచి తప్పించారని పేర్కొన్నారు.
- టెండర్ల పద్ధతి: ప్రతి టెండర్‌లోనూ 'ప్లస్ టెన్ల పద్ధతిని అనుసరిస్తూ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.

2లో

## ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..



గుంటూరు: ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసే క్రమంలో మంటల్లో చిక్కుకున్న మహిళ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. ప్రియుడిపై కోపంతో అతని కుటుంబ సభ్యులపై ఓ మహిళ పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలోని సుద్దపల్లిలో శనివారం రాత్రి కలకలం రేపింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సుద్దపల్లికి చెందిన మల్లేష్‌కు తెనాలికి చెందిన దుర్గ అనే మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. అప్పటికే దుర్గకు వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. పేజీ 2లో ▶

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



- దోపిడీ ఆరోపణలు: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని, ఆ దోపిడీ సొమ్ము పంచుకోవడంలో వచ్చిన విభేదాల వల్లే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైందని సంచలన ఆరోపణ చేశారు.
- సింగరేణి అంశం: కొత్తగూడెం కేంద్రంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్ దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు.

2లో

## నాంపల్లి అగ్నిప్రమాదం.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం



2లో

## అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం



అరసవల్లి: రథసప్తమి సందర్భంగా అరసవల్లిలోని ఆదిత్యుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ల విక్రయం నిలిపివేసింది. ఇప్పటికే జారీ చేసిన అన్నిరకాల పాస్‌లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. పేజీ 2లో ▶

# సంపాదకీయం

## ఆ భేటీ మాటేంటి?

గజం మిథ్య -- పలాయనం మిథ్య అంటారు. అధికారంలో ఉన్న వారిపై ప్రతిపక్షలు -– ప్రతిపక్షంలో ఉన్న వారిపై అధికార పక్షం చేసే ఆరోపణలు ఇప్పుడు ఇలాగే ఉంటున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపణలు చేయడం, అధికారంలోకి రాగానే ఎదురుదాడి చేయడం రాజకీయ పక్షలకు అలవాటుగా మారింది. తెలంగాణ రాజకీయాలలో ఇప్పుడు ఇది స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలోకి రాగానే ప్రభుత్వం తీసుకునే చర్యలను కక్ష సాధింపు చర్యలుగా పేర్కొంటూ రక్షణ పొందడం అలవాటుగా చేసుకున్నారు. పనిలో పనిగా దృష్టి మళ్లింపు రాజకీయాలను జోడిస్తారు. విచారణలు సాగుతూ ఉంటాయి. విషయం మాత్రం తేలదు. ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతాయి. ఆధారాలు లభించిన సందర్భాలలో కూడా చర్యలు ఉండవు. తెలంగాణలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వ్యవహారంతోపాటు కేసీఆర్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అంతకు ముందు ఫార్ములా --ఈ కారు రేసు వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం కొంత కాలం హడావుడి సృష్టించాయి. ఫార్ములా--ఈ కారు రేసు వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు ఏమైందో తెలియదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసి చేతులు దులుపుకొంది. సీబీఐ దర్యాప్తుపై కేంద్రం మౌనంగా ఉంటోంది. అంటే, వ్యవస్థలు తమకు తాముగా పనిచేయవని స్పష్టమవుతోంది. ఈ రెండు అంశాలలో అధికార దుర్వినియోగం జరిగిందన్నది వాస్తవం. అలాగే కేసీఆర్ జమానాలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది కూడా వాస్తవం. అయినా దేనిపైనా చర్యలు ఉండవు. విషయ తీవ్రత ఎంతగా ఉన్నప్పటికీ ఇదంతా రాజకీయ కక్ష సాధింపులో భాగమంటూ అందుకు బాధ్యులైన రాజకీయ పార్టీలు ఆరోపణలను తేలికగా తీసి పారేస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాలు కూడా ఆయా అంశాలను రాజకీయ క్రీడలో భాగంగానే పరిగణిస్తున్నాయి.

**చర్యలు వదిలేసి ఎదురుదాడి...**

ఒకప్పుడు ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, అక్రమాలను మీడియా లేదా ప్రతిపక్షలు వెలుగులోకి తెచ్చినప్పుడు వెంటనే చర్యలు ఉండేవి. అందుకు బాధ్యులైన మంత్రులు రాజీనామా చేసేవారు. ఆ తర్వాత కొంత కాలానికి విచారణ పేరిట కాలయాపన చేయడం జరిగేది. దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా ఎదురుదాడి మొదలైంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వంలో అవినీతిని ఎత్తి చూపిన మీడియాపై ఎదురుదాడి చేయడంతో పాటు కులం అంటగట్టడం మొదలెట్టారు. దురుద్దేశాలు ఆపాదించేవారు. ఈ క్రమంలో మీడియా కన్నును మీడియాకు చెందిన వారితోనే పొడిపించేవారు. దీంతో అసలు విషయం పక్కదారి పట్టేది. రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఈ సంస్కృతి ఇప్పుడు తెలుగునాట నలుదిశలా వ్యాపించింది. తప్పు చేసిన వాళ్లు ఏ మాత్రం బెరుకు లేకుండా ఎదురుదాడికి దిగుతున్నారు. తమను కాపాడుకునేందుకు కులాలను రంగంలోకి తెస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ వ్యవహారాన్ని గత వారం నేను వెలుగులోకి తెచ్చిన తర్వాత ఇటువంటి క్రీడకు మళ్లీ తెరలేపారు. విషయ తీవ్రతను తక్కువ చేసి చూపేందుకు ఇదేదో రెండు మీడియా సంస్థల మధ్య యుద్ధంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయగా, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాత్రం ఎదురుదాడికి దిగారు. నాకు దురుద్దేశాలు ఆపాదించే ప్రయత్నం చేశారు. వేరెవరి ప్రయోజనాల కోసమో ఆ కథనం రాశానని ప్రచారం చేస్తున్నారు. మహిళా అధికారుల వ్యక్తిత్వ హననం చేస్తూ ఎన్టీవీలో కథనం ప్రసారం అయ్యేవరకు ఈ టెండర్ల విషయం కూడా నాకు తెలియదు. ఆ తర్వాతే వివరాలు తెలిశాయి. 'పెట్టుబడులు, కట్టుకథలు, విషపు రాతలు' అని భట్టి విక్రమార్క నన్ను నిందించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను-- నైనీ కోల్ బ్లాక్‌ను పొందేందుకు భట్టి విక్రమార్క, ఎన్టీవీ యజమాని నరేంద్ర చౌదరి ప్రయత్నించడం నిజం కాదా? మీరు సింగరేణి ఉన్నతాధికారులను పిలిపించి చర్చించడం నిజం కాదా? ఈ నేపథ్యంలో నేను రాసిన కథనం వల్ల చెలరేగిన మంటలు చల్లారకపోవడంతో టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని అధికార పార్టీ మళ్లీ తెరమీదకు తెచ్చింది. ఫలితంగా అసలు విషయం పక్కదారి పట్టింది. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు తెరమీదకు వచ్చాయి. ఈ క్రమంలో పరిశోధనాత్మక జర్నలిజం శీల పరీక్షను ఎదుర్కోవలసి వస్తోంది.

**దిద్దుబాటు ఏదీ?**

1985కి పూర్వం ప్రభుత్వంలో జరిగే అవకతవకలు, అంటే కుంభకోణాలు వెలుగులోకి తేవడంలో ఇంగ్లిషు పత్రికలు క్రియాశీలకంగా వ్యవహరించేవి. అప్పట్లో పరిశోధనాత్మక కథనాల ప్రచురణలో దక్కన్ క్రానికల్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ద హిందూ పత్రికలు పోటీ పడేవి. ఈ పత్రికల్లో వచ్చే కథనాలతో ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడి దిద్దుబాటు చర్యలు తీసుకునే వారు. అక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకునేవారు. దీంతో సదరు కథనాలను రాసిన జర్నలిస్టులకు మంచి పేరుతోపాటు వృత్తిపరంగా గొప్ప కిక్కు వచ్చేది. ఆ తర్వాతి కాలంలో ఆంగ్ల పత్రికలను వెనక్కు నెట్టి తెలుగు పత్రికలు ఈ పాత్రను పోషించాయి. సంచలన కథనాలు రాసిన జర్నలిస్టులకు యాజమాన్యాలు రివార్డులు ఇచ్చేవి. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు దాదాపుగా ఇదే పరిస్థితి ఉండేది. ఆయన హయాంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రభుత్వ పనులకు టెండర్లు వేయడం అనే ప్రక్రియకు నిర్వచనం మార్చివేశారు. తాము ఎంపిక చేసిన కంపెనీలకే పనులు దక్కేలా సిండికేట్ విధానాన్ని తీసుకొచ్చారు. ఈ పని చేసినందుకు ప్రభుత్వ పెద్దలు ఆరు శాతం కమీషన్ తీసుకొనేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఈ విధానం ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదర్శంగా మారింది. కాకపోతే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పర్సెంటేజీ అమల్లో ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపట్టే పనులకు మాత్రమే పోటీతత్వంతో కూడిన టెండర్లు దాఖలవుతున్నాయి. రాజశేఖరరెడ్డి అమలు చేసిన విధానాన్ని రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆయా ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకొని అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో అవినీతి వ్యవస్థీకృతమైంది. టెండర్ల గూడుపుఠాణీ ప్రభుత్వ పెద్దలకు హక్కుగా మారింది. ఎప్పుడైనా సదరు గూడుపుఠాణీకి సంబంధించిన వార్తలు మీడియాలో వస్తే రాజశేఖరరెడ్డి బాటలో ఎదురుదాడి చేస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో ఇదే జరిగింది.

**భట్టి మాటలు... నిజాలు!**

కాంట్రాక్టర్లను బాధ్యులుగా చేయడానికి ప్రవేశపెట్టిన సైట్ విజిట్ అనే విధానాన్ని టెండర్లలో పాల్గొనే అర్హతగా మార్చివేశారు. ఈ నిబంధనను అడ్డుపెట్టుకునే నైనీ కోల్ బ్లాక్‌ను హస్తగతం చేసుకొనే స్కెచ్ రూపొందించారు. ఈ విషయాన్ని నేను వెలుగులోకి తేవడంతో, ఇందులో ప్రధాన పాత్రధారి అయిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యథవిధిగా ఎదురుదాడికి దిగారు. తాను రాజశేఖరరెడ్డి అనుచరుడినని, ఆయనపై కోపం తనపై తీర్చుకుంటున్నారని నన్ను దృష్టిలో పెట్టుకొని విమర్శలు చేశారు. ఎప్పుడో పదహారు సంవత్సరాల క్రితం చనిపోయిన రాజశేఖరరెడ్డిపై ఎవరికి మాత్రం ఎందుకు కోపం ఉంటుంది? చిల్లర వార్తలకు భయపడబోనని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

## భూములకు శాశ్వత చట్ట భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రతిపక్షలు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని, ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి అగ్నిప్రమాదం.. పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో అగ్ని ప్రమాద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వైపు భవన యజమాని సతీశ్ బచాస్‌ను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

అగ్ని ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐదుగరు మరణించడం బాధాకరమన్నారు. ఫర్నిచర్ దుకాణం యజమాని నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

అగ్ని ప్రమాదంపై హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే ఫిర్యాదు చేయాలని కోరారు

## అరసవల్లికి పోటెత్తిన భక్తజనం.. రద్దీ నియంత్రణకు అధికారుల కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రద్దీని క్రమబద్ధీకరించి భక్తులందరికీ దర్శనం అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని క్యూలైన్లలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు చిన్నపిల్లలు స్వామివారి దర్శనానికి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కొత్తగూడెం (సింగరేణి): మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ప్రియుడి కుటుంబంపై పెట్రోల్ పోసి..

మొదటి పేజీ తరువాయి

దీనిపై శనివారం తెనాలిలో పంచాయితీ పెట్టారు. దీంతో కోపం పెంచుకున్న దుర్గ సుద్దపల్లికి చేరుకుని.. మల్లేష్ భార్యతో వాగ్వాదానికి దిగారు. ఆమెపై, కుమారుడిపై, మల్లేష్ తల్లిపై పెట్రోల్ పోసి.. తెనాలిలో ఉన్న మల్లేష్‌కు ఫోన్ చేసి బెదిరిస్తూ నిప్పంటించారు. ఈ క్రమంలో దుర్గ శరీరంపైనా పెట్రోలు పడడంతో ఆమెకూ నిప్పంటుకుంది. మంటలను అదుపుచేసేందుకు వచ్చిన ఆరుగురు స్థానికులకూ గాయాలయ్యాయి. బాధితులందరినీ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ దుర్గ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.

## సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్‌ను బొగ్గు కుంభకోణం నుంచి బయటపడేసేందుకు యత్నించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర త్ఝుశీ) విమర్శించారు. ఈ స్కామ్‌ను బయటపెట్టిన తమ పార్టీపై బురద జల్లుతున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

"2025 మేలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చింది. దీని తొలి లబ్ధిదారు సీఎం బంధువు, శోధా కన్‌స్ట్రక్షన్ యజమాని సృజన్‌రెడ్డి. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ విజిట్ నిబంధన పెట్టారు. ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదు.. పారదర్శకత, నిజాయతీ ఉంటే సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి. 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచారు.. ఎంతమందికి సర్టిఫికెట్ ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని.. కావాల్సిన వారికే ఇచ్చారని జీసీసీ, మహాలక్ష్మి వంటి అనేక కంపెనీలు ఫిర్యాదు చేశాయి. నా వద్ద ఫొటోలు, వీడియోలు, మెయిల్స్ ఉన్నాయి. విచారణకు ఆదేశిస్తే ఆధారాలు ఇస్తా. సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతా" అని హరీశ్‌రావు అన్నారు.

## అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురంలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటారని మోదీ అన్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని.. 7 వేలకు పైగా చెట్లను నాటారని పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 130వ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు.

**మన ఉత్పత్తుల నాణ్యత అత్యుత్తమంగా ఉండాలి..**

భారతీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు తమ వస్తువుల తయారీలో నాణ్యతపై దృష్టి సారించాలని ప్రధాని పేర్కొన్నారు. నాణ్యతను ఒక బెంచ్‌మార్క్‌లా చేసేందుకు సంకల్పించాలని పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు టాప్ క్వాలిటీకి పర్యాయపదంగా మారాలని సూచించారు. లోపాలు లేని వస్తువులను తయారు చేయాలని పరిశ్రమలను కోరారు. వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్.. ఇలా మనం తయారు చేసే ఏ వస్తువైనా ఉత్తమంగా ఉండేలా చూడాలన్నారు. యువతకు అన్ని రంగాల్లో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రపంచ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. భారత్‌లో పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లతో లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు.

**మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తారన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆ దేశాధ్యక్షడు పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ తనకు చెప్పారన్నారు.

## వాయుకాలుష్యం.. కోట్లాదిమందిపై భారం: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు.

పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

దిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు దిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

## శుభాంశు శుక్లాకు అశోక చక్ర..!

మొదటి పేజీ తరువాయి

అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.గతేడాది నిర్వహించిన యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన విషయం తెలిసిందే. యాక్సియం-4 మిషన్ లో భాగంగా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు.. అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం చేశారు.

## నిజరూపం తేజోమయం..

మొదటి పేజీ తరువాయి

అర్ధరాత్రి 12.30 గంటలకు దేవస్థానంలో ఆరంభమైన మహాక్షరాభిషేక సేవ నయనానందకరంగా సాగింది.

కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు

మాఘశుద్ధ సప్తమి రోజున అశేష భక్తజనుల కోలాహలం మధ్య సూర్యనారాయణస్వామి దేవస్థానంలో శనివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. భానుడి నిజరూపం దర్శనంతో భక్తులు పులకించిపోయారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇప్పిలి నగేష్‌శర్మ నిర్వహణలో అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయ్యిదాల నడుమ క్షరాభిషేకాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## క్యాన్సర్‌పై యుద్ధంలో అలుపెరగని దత్తాత్రేయుడు.. మన పద్మభూషణుడు



క్యాన్సర్ అంటే మరణశాసనం కాదు.. అది జయించదగిన జబ్బు అని ప్రపంచానికి చాటారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ఎందరికో పునర్జన్మనిచ్చారు. మన దేశ మాజీ ప్రధానుల నుంచి అమెరికా అధ్యక్షుల వరకు అందరికీ ఆత్మీయ వైద్యుడిగా పేరుగాంచారు. ఆయనే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు . ఆయన సేవల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

కృష్ణా జిల్లా మంటాడలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో దత్తాత్రేయుడు జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మచిలీపట్నంలో సాగింది. కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, హైదరాబాద్ ఉస్మానియాలో ఎండీ చేశారు. ఆ సమయంలోనే క్యాన్సర్‌ను అంతం చేయాలనే గట్టి సంకల్పాన్ని గుండెల్లో నింపుకొన్నారు. కేవలం 8 డాలర్లతో అమెరికా గడ్డపై అడుగుపెట్టారు. ఈనాడు ప్రపంచం గర్వించే స్థాయికి చేరుకున్నారు.

వైద్య ప్రపంచంలో డాక్టర్ నోరి పేరు వినగానే గుర్తొచ్చేది బ్రాకీ థెరపీ. అప్పట్లో క్యాన్సర్ చికిత్స అంటే శరీరమంతా రేడియేషన్ ఇచ్చే వారు. కానీ, డాక్టర్ నోరీ క్యాన్సర్ ఉన్న కణతి దగ్గరే రేడియో ధర్మిక పదార్థాలను ఉంచి చికిత్స చేసే వినూత్న పద్ధతిని ప్రపంచానికి పరిచయం చేశారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్సలో ఆయన తీసుకొచ్చిన మార్పులు లక్షలాది మంది ప్రాణాలను కాపాడాయి. కంప్యూటర్ ఎయిడెడ్ బ్రాకీ థెరపీ విధానానికి ఆయన్నే ఆద్యుడిగా పిలుస్తారు. ఎన్ని దేశాలు తిరిగినా, ఎన్ని గౌరవాలు పొందినా తన సొంతగడ్డపై ప్రేమను మరిచిపోలేదు. హైదరాబాద్‌లోని ఇండో - అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనలో ఆయన కృషి వెలకట్టలేనిది.

అమరావతిలో ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి నోరి దత్తాత్రేయుడు అంకురార్పణ చేశారు. మారుమూల గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తూ పేదవారికి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంచడమే తన లక్ష్యమని ఆయన నిరూపించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ చికిత్సలో వస్తున్న మార్పులపై డాక్టర్ నోరి మరింత చురుగ్గా పనిచేస్తున్నారు. ఏఐ సాయంతో క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించే సాంకేతికతను భారత్‌కు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఏపీ ప్రభుత్వానికి వైద్య ఆరోగ్య రంగంలో ప్రత్యేక సలహాదారుగా వ్యవహరిస్తూ.. ప్రతి జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# గొల్లల మామిడాడ లో ఘనంగా రథోత్సవం

- రథోత్సవం ప్రారంభించిన యువ నేత మనోజ్ రెడ్డి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



గొల్లల మామిడాడ ప్రసిద్ధ శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి రథోత్సవం నిర్వహించడం ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ప్రతి ఏడాది మాఘ మాసంలో వచ్చే రథసప్తమి రోజున సూర్యభగవానుడిని భక్తులు ప్రత్యేకంగా పూజిస్తారు.కాగా రథసప్తమి సందర్భంగా అనపర్తి నియోజకవర్గ టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని రథోత్సవం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి రిపబ్లిక్ డే వేడుకల్లో దుర్గశ్రీకృష్ణ



తెలంగాణకు చెందిన యువ కూచిపూడి నర్తకి దుర్గశ్రీకృష్ణ, భరత్‌నగర్ కాలనీకి చెందిన ఎ. మధుసూదన్ రావు, ఎ. జగదీశ్వరి దంపతుల కుమార్తె, రెండోసారి న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. ఆమె మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో కూచిపూడి నృత్య ప్రదర్శన కోసం ఎంపికయ్యారు.

ఇదివరకు 2024లో ఎన్సీసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలను ప్రతినిధిత్వం చేసిన దుర్గశ్రీకృష్ణ, ఇప్పుడు 2026లో డాక్టర్ బాలాజీ కుమార్ గారి శిష్యురాలిగా మరోసారి జాతీయ వేదికపై కూచిపూడిని ప్రదర్శించనున్నారు. జనవరి 26న న్యూఢిల్లీలో జరిగే వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ఆమె ప్రదర్శన ఇవ్వనున్నారు.

# కృష్ణభక్తితోనే ఇంద్రియ నిగ్రహం సాధ్యం - గోకులేష్ ప్రభుజీ

**జహీరాబాద్, భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 25:**



కృష్ణ భక్తి రసభావన యందు మనసు లగ్నం కానిదే ఇంద్రియ నిగ్రహం సాధ్యపడదని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు గోకులేష్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక సాయిరాం కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణం లో జరిగిన సత్సంగ సభలో భక్తులనుద్దేశించి ఆయన అనుగ్రహభాషణం చేశారు. కృష్ణ పరమాత్మ యందు మనః పూర్వకంగా లగ్నం చేయనిదే విషయ కర్మలనుండి విముక్తి కాబోరని పేర్కొన్నారు. బ్రహర్షి విశ్వామిత్ర సైతం మేనక మువ్వల సవ్వడికే తన దీర్ఘ కాల తపస్సును భగ్నపరచుకోవడం గమనిస్తే ఇంద్రియ నిగ్రహం పాటించడం ఎంత కష్టతరమో తెలియజేస్తుందని వివరించారు. ఇంద్రియాలన్నీ దృఢత్వం కల్గియున్నవేనని,అయితే వాటిని విసర్జించడం ఒక్క కృష్ణ భక్తితోనే సాధ్యపడుతుందన్నారు. హరేకృష్ణ మహామంత్రం మనిషిని పరమాత్మ యందు నిలిపే సాధనంగా ఉపకరిస్తుందని సెలవిచ్చారు. విషయ భోగాలను త్యజిస్తూ దైవానికి దగ్గరవడమే ముక్తికి సోపాన మార్గమని హితవు పలికారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసంగా ఒక మాల జపం చేయాలని సూచించారు. అంతకుముందు శ్రీ కృష్ణ కీర్తనలతో సాయిరాం కాలనీలో శోభాయాత్ర నిర్వహించారు. కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులు పరవశించి పోయారు. స్థానిక వ్యాపారి చింతల్గట్టు వీరేశం ప్రసాద వితరణ చేయగా, నరసింహ ఆరతితో 191 వ నగర సంకీర్తన వైభవంగా ముగిసింది.

# సూర్యాష్టక పారాయణం సర్వజనులకు శ్రేయోదాయకం: పండితులు రెడ్డి సురేష్ శర్మ

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనపర్తి శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో పండితులు రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో కర్రి సుధాకర్ రెడ్డి అలివేలు దంపతులు, చిరంజీవి ధన శ్రీ పంచలోహ సూర్య భగవానుడు విగ్రహానికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, సహస్రనామ అర్చన, విశేష అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ సూర్య ఆరాధన ఇష్టత వివరించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పారాయణం చేయడం సర్వజనులకు శ్రేయోదాయకమని సురేష్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో కె కృష్ణ, పి మౌని, సాయి విఖ్యాత్ రెడ్డి, సర్వ లక్ష్మి, రెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం



గణతంత్ర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు దేశ రాజధాని ఢిల్లీలో అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. వేడుకలు జరిగే కర్తవ్యపథ్‌లో ఢిల్లీ పోలీసులు, పారామిలిటరీ దళాలు భారీగా మోహరించాయి.భద్రతా కారణాల దృష్ట్యా కర్తవ్యపథ్ పరిసరాల్లో జరుగుతున్న సెంట్రల్ విస్టా ప్రాజెక్టు నిర్మాణ పనులను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఎర్రకోట సమీపంలో నవంబర్‌లో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో ఈసారి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.ఈసారి స్నైపర్ల సంఖ్యను రెట్టింపు చేయడంతో పాటు ప్రతి భవనం వద్ద యాంటీ డ్రోన్ బృందాలను నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు. ...

# సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే సత్తి

- కష్టకాలంలో అండగా నిలిచిన పార్టీ శ్రేణులకు సముచిత స్థానం

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**



మూడేళ్ల తర్వాత వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడం ఖాయం అప్పుడు శిలాఫలకాలు ధ్వంసం చేసిన, అక్రమ కేసులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. రంగంపేట మండలం ముకుందవరం లో పట్టి కార్యకర్తలతో సమావేశం, పందిరి ఆనంద్ జన్మదిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే సత్తి పాల్గొని అనంతరం మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పందిరి ఆనంద్ ను రాష్ట్ర ఎస్ఎస్సి సెల్ కార్యదర్శిగా నియమించడం అందునా చిన్న గ్రామమైన ముకుందవరం కు చెందిన నేతకు దక్కడం అపూర్వ గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాల, వెల్నెస్ సెంటర్ల శిలాఫలకాలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాలతో కూటమి శ్రేణులు ధ్వంసం చేయడం రాజకీయ దౌర్భాగ్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. దమ్ముంటే కొత్త భవనాలు నిర్మించి మీ పేర్లు పెట్టుకోండి అంతేకానీ ఉన్న వాటిని పాడు చేయడం చేతకాని పాలనకు అద్దం పట్టే చర్యగా అభివర్ణించారు.

సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. కాపు నేస్తం,బిసి,ఎస్సి మైనార్టీలకు ఆర్థిక సహాయం వంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రశ్నించారు. పండగ వేళ మద్యం బాటిల్స్ పై అదనంగా రూ. 20 వసూలు చేస్తూ బెల్టు షాపుల ద్వారా ప్రజల రక్తాన్ని పీలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కులమత పార్టీల భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి జగన్మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ఈ సందర్భంగా ముకుందవరంలో కార్పొరేట్ స్థాయిలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన పందిరి ఆనంద్, కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అందించారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో తప్పకుండా సముచిత గుర్తింపు ఉంటుందని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళాకారులకుసొంత నిధులతో నూతన భవన్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

- భవన నిర్మాణం కోసం భూమి కేటాయించేందుకు కృషి..
- మంత్రి వివేక్ తో మాట్లాడి పనులు చేపడతాం:
- కార్పొరేటర్ సీఎన్ రెడ్డి.

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ**





మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు తన వంతు సహాయ సహకారాలు అందించడానికి నేనెప్పుడూ ముందుంటానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించిన్న దానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్,రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు .అనంతరం తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ కళాకారుల యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ..యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం,వారికున్న ఇబ్బందులను సావధానంగా విని యూనియన్ కు ఉన్న సమస్యలను సభ వేదికగా వివరించారు.అంతేకాకుండా యూనియన్ కు సొంత స్థలము కేటాయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని, భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం ఎంతో ముఖ్యమనరు . అనంతరం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహకారంతో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాకారుల కోసం పక్క భవన నిర్మానము కోసం స్థలం కేటాయించి భవన నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.దాంతోపాటు భావన నిర్మాణానికి సొంత విరాళాన్ని ఇస్తానని సభాముఖంగా ఆయన వెల్లడించారు .అందుకు యూనియన్ సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ..మీ యూనియన్ అభివృద్ధి కోసం సొంత స్థలం కోసం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఈ విషయంపై సర్వే చేయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ నూకరాజు,ఆల్ కమిటీ చైర్మన్ నందూరి రాము,ఎస్ఆర్ఎస్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్,ఆర్గనైజ్ సెక్రెటరీ కేపీ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్,జాయింట్ సెక్రెటరీ రజిని,శ్రీకాళ,ఈసీ కమిటీ సభ్యులు సౌదామిని,మాధురి,పద్మ,నాగమణి,వర్షిత,మలాది కుటుంబ శర్మ,వాలి సత్య ప్రకాష్,సంజీవరావు,అకెళ్ళ గోపాలకృష్ణ,ర్యాలీ మోహన్ రావు,వెంకటేశ్వరరావు,పిఆర్ఓ గోంగూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో బై పాస్ రోడ్ విస్తరణ...

- ఆర్డీవో ఇల్లు, ఆర్అండ్ బి ప్రహారీ గోడను కూల్చిన అధికారులు..
- ప్రజల కోసం మే బై పాస్ రోడ్ విస్తరణ ...
- ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని కూల్చి వేయించిన జగ్గారెడ్డి...

**భారతీయ వెలుగు సంగారెడ్డి**





సంగారెడ్డి పట్టణం లో ని బై పాస్ రోడ్ విస్తరణ పనులలో భాగంగా స్వయంగా కూల్చివేతలు పర్యవేక్షించిన జగ్గారెడ్డి సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ పనులు గత రెండు రోజులుగా చురుకుగా కొనసాగుతున్నాయి. జగ్గారెడ్డి స్వయంగా విస్తరణ పనులను పర్యవేక్షించారు.

సంగారెడ్డి బై పాస్ రోడ్ విస్తరణ లో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ నుండి బసవేశ్వర విగ్రహం వరకు రోడ్ వెడల్పు కోసం సీఎం రేవంత్ రెడ్డి కి లెటర్ ఇవ్వడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి రూ. 12 కోట్ల నిధులను మంజూరు చేశారని జగ్గారెడ్డి వివరించారు. పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా అర్అండ్ బి ప్రహారీ గోడ, ఆర్డీవో ఇల్లు ను ప్రజల కోసం రోడ్ విస్తరణ లో భాగంగా జగ్గారెడ్డి దగ్గరుండి కూల్చి వేయించారు. రోడ్ విస్తరణ పూర్తయితే ప్రశాంత్ నగర్ కాలనీ, ఇందిరా కాలనీ, విజయ్ నగర్ కాలని, డ్రైవర్స్ అసోసియేషన్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ, రెవెన్యూ కాలనీ, బ్యాంకర్స్ కాలనీ, అయ్యప్ప కాలనీ, ఆర్డినెన్సు ఫ్యాక్టరీ కాలనీ ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అదే విధంగా కొత్త బస్టాండ్ నుండి ఐబి మీదుగా బసవేశ్వర చౌరస్తా, కొండాపూర్, సదాశివపేట కు వెళ్ళే వాహనదారుల కు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయని జగ్గారెడ్డి తెలిపారు. బై పాస్ రోడ్ విస్తరణ లో కేవలం ప్రభుత్వానికి సంబంధించిన నిర్మాణా లే ఉన్నాయి. వాటిని మాత్రమే కుల్చివేస్తున్నామని జగ్గారెడ్డి వివరించారు. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తుల ను రోడ్ విస్తరణ లో భాగంగా కుల్చివెయ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎండిఎ, మున్సిపల్ , విద్యుత్ అధికారుల తో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు బొంగుల రవి, రఘు గౌడ్, జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు.. ఇరాన్ సమీపానికి అమెరికా యుద్ధనౌకలు

- మధ్యప్రాచ్యం వైపు కదులుతున్న అమెరికా యుద్ధ నౌకలు
- భారీ నౌకాదళాన్ని పంపుతున్నట్లు ధ్రువీకరించిన ట్రంప్
జఎలాంటి దాడి జరిగినా పూర్తిస్థాయి యుద్ధమేనని ఇరాన్ హెచ్చరిక
- సర్వసన్నద్ధంగా ఉన్నామన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్
- మధ్యప్రాచ్యంలో పాట్రియాట్, థాడ్ వ్యవస్థల మోహరింపు



మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇరాన్ సమీపానికి అమెరికా భారీ యుద్ధ నౌకాదళాన్ని తరలిస్తుండటంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామంపై ఇరాన్ తీవ్రంగా స్పందిస్తూ, తమపై ఎలాంటి దాడి జరిగినా దానిని పూర్తిస్థాయి యుద్ధంగానే పరిగణిస్తామని గట్టిగా హెచ్చరించింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని స్వయంగా ధ్రువీకరించారు. “భారీ సంఖ్యలో మా యుద్ధనౌకలు ఆ దేశం వైపు కదులుతున్నాయి. ఏమీ జరగకూడదనే అనుకుంటున్నా. ముందుజాగ్రత్త చర్యగానే ఈ నిర్ణయం తీసుకున్నాం” అని ఆయన తెలిపారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుంచి యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక నేతృత్వంలోని బృందం మధ్యప్రాచ్యం వైపు వస్తోంది. ఈ బృందంలో యూఎస్ఎస్ మెక్‌ఫాల్, యూఎస్ఎస్ మిట్‌స్చెర్ అనే రెండు డిస్ట్రాయర్లు, మూడు యుద్ధ నౌకలు, ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్లు ఉన్నాయి. అమెరికా చర్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమపై ఎలాంటి దాడి జరిగినా, అది చిన్నదైనా పెద్దదైనా, దాన్ని సంపూర్ణ యుద్ధంగానే పరిగణిస్తామని ఓ సీనియర్ ఇరాన్ అధికారి హెచ్చరించారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) కమాండర్ జనరల్ మహ్మద్ పాక్?పూర్ మాట్లాడుతూ.. “మా దళాలు గతంలో కంటే అత్యంత అప్రమత్తంగా, వేలు ట్రిగ్గర్‌పైనే ఉంచి సిద్ధంగా ఉన్నాయి” అని స్పష్టం చేశారు.

ఇరాన్‌లో ఇటీవల జరిగిన నిరసనలపై అక్కడి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిన నేపథ్యంలో అమెరికా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా చెబుతోంది. మరోవైపు, మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాల రక్షణ కోసం పాట్రియాట్, థాడ్ (ఁనాూాణ) వంటి అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలను కూడా అమెరికా మోహరిస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లో అమెరికా నౌకాదళం మధ్యప్రాచ్యానికి చేరుకోనుండటంతో పరిస్థితి మరింత ఉత్కంఠభరితంగా మారింది.

# అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులుగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక

**– కార్యవర్గ సభ్యులుగా ఎస్ఎం హుస్సేనీ ముజీబ్, కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్ లు ఎన్నిక**






**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 25:**
అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ సమావేశాలు మహారాష్ట్ర లోనీ షిరిడీలో జనవరి 23 నుండి 26 వరకు భారతదేశ వ్యాప్తంగా ఉన్న 28 రాష్ట్రాల ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని చెప్పి తీర్మానించడం జరిగింది. ఈ సమావేశాలకు జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ శ్రీ కుమార్ నేతృత్వంలో జరగగా తదుపరి జరిగిన ఎన్నికలలో తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ను జాతీయ ఉపాధ్యక్షులుగా, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుసేని ముజీబ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, జాతీయ కార్య వర్గ సభ్యులుగా మరియు రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ లను జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి నలుగురికి జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు తెలంగాణ ఉద్యమ సంఘం పక్షాన ఉద్యమ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మారం జగదీశ్వర్, ముజీబ్, కస్తూరి వెంకట్, సత్యనారాయణ గౌడ్ లు ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆనందం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెకు తెలంగాణ ఎన్జీవోల సంఘంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధమవుతున్నామని ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# ఇక "ధరణి" సీరియల్ -- రూ. లక్ష కోట్ల స్కాం

బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ భూకబ్జాలకు కేంద్రంగా మారిందని తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు తాజాగా ప్రభుత్వం నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలినట్లుగా తెలుస్తోంది. సిద్దిపేట, సిరిసిల్ల వంటి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్?గా చేపట్టిన ఈ విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని చెబుతున్నారు.




## ధరణితో 15వేల ఎకరాల్లో అక్రమాలు

రికార్డులు సరిగ్గా లేని భూములు, వివాదాస్పదమైన ఖరీదైన ఆస్తులను ఒక మాఫియాగా ఏర్పడి నిబంధనలకు విరుద్ధంగా తమ పేర్ల మీదకు మార్చుకున్నట్లు ప్రాథమిక నివేదిక స్పష్టం చేస్తోంది. అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు మరియు నిషిద్ధ జాబితా లో ఉన్న భూములను అత్యంత రహస్యంగా ధరణి రికార్డుల నుంచి తొలగించి, ప్రైవేటు వ్యక్తుల పేర్లపైకి మార్చినట్లుగా బయటపడిందని చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి పరిధిలో సుమారు 15,000 ఎకరాల పైచిలుకు ప్రీమియం భూములు అక్రమాలకు గురైనట్లు లెక్కలు తేలాయని నివేదికలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

## లక్ష కోట్లకుపైగా విలువైన భూముల గోల్ మాల్

వీటి విలువ అక్షరాలా లక్ష కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. అర్ధరాత్రి వేళల్లో పోర్టల్ ఓపెన్ చేసి డేటాను మార్చడం, విదేశాల నుంచి సర్వర్లను ఆపరేట్ చేయడం వంటి తీవ్రమైన అంశాలను విచారణాధికారులు గుర్తించారు. ఇటీవల మీడియాలో వస్తున్న సత్యం స్కాం భూముల వ్యవహారం కూడా ఈ నివేదికలో కీలకంగా మారినట్లు తెలుస్తోంది. గతంలో వివాదాల్లో ఉండి, రిజిస్ట్రేషన్లకు వీలులేని భూములను ధరణిలోని మాడ్యూల్స్ మార్పుల ద్వారా బీఆర్ఎస్ పెద్దలకు అనుకూలంగా మార్చినట్లు ఆరోపణలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4,848 ట్రాన్సాక్షన్లలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని నివేదికలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది.

## ముందు ముందు ధరణి సీరియల్

ఈ నివేదికను ప్రభుత్వం పూర్తిస్థాయిలో బహిర్గతం చేస్తే, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అతిపెద్ద కుంభకోణాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఫోన్ ట్యాపింగ్ పేరుతో సీరియల్ ను నడుపుతున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు..తర్వాత ధరణి స్కాంలపై సీరియల్ నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో పెద్ద ఎత్తున రాజకీయ దుమారాన్ని రేపడం ఖాయంగా కనిపిస్తోంది.

# మంచు తుపానుతో ఆఫ్ఘనిస్థాన్ అతలాకుతలం

**– భారీ వర్షాల కారణంగా దాదాపు 61 మంది మృతిచెందగా, 110 మందికి పైగా గాయపడ్డారన్న విపత్తు నిర్వహణ శాఖ**
**– మధ్య, తూర్పు ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతాల్లో తుపాన్ తీవ్రత ఎక్కువగా ఉందన్న వాతావరణ శాఖ అధికారులు**
**– భారీ వర్షాలు, మంచు కారణంగా ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు చేరుకున్న వైనం**



ఆఫ్ఘనిస్థాన్‌లో మంచు తుపాను, భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, మంచు కురుస్తుండటంతో ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితులు దారుణంగా మారాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దాదాపు 61 మంది మృతి చెందగా, 110 మందికి పైగా గాయపడినట్లు అక్కడి విపత్తు నిర్వహణ శాఖ తెలిపింది. పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని అధికారులు వెల్లడించారు. మధ్య, తూర్పు ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతాల్లో తుపాను తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాలు, మంచు కురుస్తుండటంతో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు చేరుకోవడంతో మృతుల సంఖ్య పెరిగినట్లు తెలిపింది. కాందహార్ ప్రావిన్సులో భారీ వర్షాల కారణంగా ఒక ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు.
తుపాను ప్రభావంతో ఆఫ్ఘనిస్థాన్ ప్రధాన రహదారి అయిన సలాంగ్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. అలాగే ఉజ్బెకిస్థాన్ నుంచి ఆఫ్ఘనిస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్?మిషన్ లైన్ దెబ్బతినడంతో 12 ప్రావిన్సుల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారులు ధ్వంసం కావడంతో సాంకేతిక సిబ్బంది సకాలంలో సంఘటన స్థలాలకు చేరుకోలేకపోతున్నారని అధికారులు పేర్కొన్నారు.
అకాల వర్షాల కారణంగా పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఆఫ్ఘనిస్థాన్‌లో నాలుగు కోట్ల మందికి పైగా ప్రజలు మానవతా సహాయంపై ఆధారపడుతున్నారని యునైటెడ్ స్టేట్స్ నివేదిక వెల్లడించిన నేపథ్యంలో, తాజా వరదలు దేశాన్ని మరింత పేదరికంలోకి నెట్టాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అంబర్ పేటలో 8స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

**– ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**




**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 25:**
వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం లోని 8 మున్సిపల్ డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు తథ్యమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ బద్దుల ఓంప్రకాష్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం బర్కత్ పుర లోని తెలంగాణ యువతి మండలి హాలులో పార్టీ కాచిగూడ, బర్కత్ పుర, గోల్నాక డివిజన్ల కార్యకర్తల సమావేశం జరిగింది. ముందుగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నేత, టీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు బద్దుల రవీందర్ యాదవ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంబర్ పేటలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, బీజేపీతోనే పోటీ ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ లేక్కలోకి రాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమవడంతో బస్తీల్లో, కాలనీల్లో ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ డివిజన్ల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే పార్టీ అభ్యర్థుల విషయమై చర్చించుకుందామని, అప్పటి వరకు పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పార్టీకి కార్యకర్తల బలమే కొండంత అండ అని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కరెక్టుగా చేసుకుంటే గెలుపొందడం కష్టసాధ్యమేమి కాదని, ఆ దిశగా పార్టీ నేతలు పనిచేయాలని అన్నారు. ప్రతి బూత్ కు చెందిన ఓటర్ లిస్టులో 1000 ఓట్లు ఉంటే అందులో 750 మంది ఓటర్లు మాత్రమే స్థానికంగా ఉండి ఓటు వేసే అవకాశం ఉంటుందని, అందులో 50 మంది వరకు మాత్రమే ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారికి ఓటు వేస్తారని తెలిపారు. మిగతా 700 మంది ప్రజలకు ఏ పార్టీతో సంబంధం లేకుండా ఉంటారని, అలాంటి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉండాలని అప్పుడే గెలుపు సాధ్యమవుతుందన్నారు. ఇప్పటి వరకు ఎవరికి టికెట్ ఇస్తామని హామీ ఇవ్వలేదని, పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు అన్యాయం జరగనివ్వమని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్, రవీందర్ యాదవ్, దాత్రిక్ నాగేందర్ బాజ్జీ, ఎర్ర భీష్మ దేవ్, బి. కృష్ణాగౌడ్, బుచ్చి రెడ్డి. బబ్బులు సింగ్, ఎస్.శాంతి, కాలేరు రామకృష్ణ, కాలేరు రాజు, కాలేరు భరత్, ఎస్.శ్రీశైలం, పెంట రమేష్, ఆర్.కె.బాబు, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధం

**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:25,**



పద్దెనిమిది (18) సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా రెవెన్యు అధికారి మంగిలాల్ అన్నారు. ఆదివారము వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలి నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించు కుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 16 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశములో జిల్లారెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. 18సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ప్రజాస్వామ్యము లో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించు కున్న ఐదు మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగాశాలువా లతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో గెలుపొందిన వారికీ సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా స్వీప్ అధికారి సత్తార్ , తహసిల్దార్ లక్ష్మినారాయణ, జిల్లా వైద్యాది కారి స్వర్ణ కుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ, సిబ్బంది, వెంకటేష్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలి... కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలనీ కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం ఓం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థకార్పొరేటర్ పగడాల శిరీష, మాజీ కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, బాబురావులు పాల్గొని ప్రారంభించారు. అమోర్ ఆసుపత్రి, ఆరాధ్య ఆసుపత్రి ల సహకారంతో బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి , దంత పరీక్షలతో పాటు చిల్డ్రన్స్, గైనకాలజిస్ట్, ఎముకల స్పెషలిస్టులు, ఈసిజి పరీక్షలు నిర్వహించారు. న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. 500 మంది కి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వప్న , సాయి కీర్తన, నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రామారం శ్రీశైలం గౌడ్, ఐలయ్య యాదవ్, జిల్లా గోపాల్, కర్క పెంటయ్య, ట్రస్ట్ సభ్యులు అనంతరెడ్డి, గౌరీ శంకర్ , జగన్మోహన్, విష్ణు, హనుమంత్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ జన్మదిన వేడుకలు...

**– శుభాకాంక్షలు తెలియజేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కంచి మహేందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఫతేనగర్ లోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మహేందర్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ మహేందర్ యాదవ్ పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న అంకితభావ నాయకుడని ప్రశంసించారు. ఫతేనగర్ డివిజన్?లో బిజెపి బలోపేతానికి ఆయన చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహేందర్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పార్టీతో పాటు ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేందర్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నుమాయిష్‌కు రాకండి

నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 26, 2026

# గీతం భూములపై రాజకీయ ఆరోపణలు-ఎప్పుడూ అవేనా!?

దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థల్లో ఒకటిగా పేరుగాంచిన గీతం డీమ్డ్ యూనివర్సిటీ చుట్టూ కొత్తగా మళ్లీ భూవివాదం రేపుతున్నారు. జీవీఎంసీ అప్పనంగా భూములు కట్టబెడుతోందంటూ వాస్తవాల కంటే రాజకీయ ప్రేరేపిత ఆరోపణలే ఎక్కువగా చేస్తున్నారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా విశాఖ తీరంలో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఈ సంస్థ, అప్పట్లో ప్రభుత్వం కేటాయించిన భూముల్లోనే తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. కేవలం సాంకేతిక అంశాలను అడ్డం పెట్టుకుని, ఒక ప్రతిష్టాత్మక విద్యాసంస్థపై కబ్జా ముద్ర వేసి ఇబ్బందిపెట్టారు. ఇప్పుడు ఆ సాంకేతికపరమైన సమస్యలు అధిగమించేందుకు సొమ్ము చెల్లించేందుకు సిద్ధపడితే




అదీ తప్పే అంటున్నారు.

**ప్రభుత్వం కేటాయించిన భూములే !**

వివాదాస్పదమని చిత్రీకరిస్తున్న భూముల్లో గీతం సంస్థ ఎటువంటి శాశ్వత కట్టడాలు నిర్మించలేదు. ఆ స్థలాలను విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం క్రీడా మైదానాలుగా , ఇతర విద్యా సంబంధిత అవసరాలకేవాడుతున్నారు. 40 ఏళ్ల క్రితం కేటాయింపులు జరిగినప్పుడు ఉన్న రెవెన్యూ రికార్డులకు, ప్రస్తుత డిజిటల్ రికార్డులకు మధ్య ఉన్న చిన్నపాటి వ్యత్యాసాలను భూ ఆక్రమణలుగా చిత్రీకరించడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది. సంస్థ యాజమాన్యం రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతోనే, ఈ అంశాన్ని వివాదాస్పదం చేసి బురద చల్లే ప్రయత్నం జరుగుతోందనేది బహిరంగంగా అందరికీ తెలిసిన విషయం.

**సాంకేతిక అంశాలతో కబ్జా ముద్ర**

నిజానికి, గీతం యాజమాన్యం చట్టానికి విరుద్ధంగా వ్యవహరించాలని ఎప్పుడూ భావించలేదు. ఒకవేళ సాంకేతిక పరంగా ప్రభుత్వ రికార్డుల్లో ఏవైనా తేడాలు ఉంటే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించి ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి సంస్థ ఎప్పుడో సుముఖత వ్యక్తం చేసింది. నిబంధనల మేరకు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, గతంలో కక్షపూరితంగా ప్రహరీ గోడలు కూల్చడం వంటి చర్యలు విద్యాసంస్థల ప్రతిష్టను దెబ్బతీసేలా సాగాయి. ఇప్పుడు జీవీఎంసీ ఈ సమస్యను పరిష్కరించేందుకు సిద్ధమయింది. క్రమబద్దీకరించేందుకు సిద్ధమయింది. అయినా ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు .
జాతీయ స్థాయిలో NAAC A++ గ్రేడ్ పొంది, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఇలాంటి సంస్థలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. కేవలం రాజకీయ వైరుధ్యాల వల్ల విద్యాసంస్థలను ఇబ్బందులకు గురిచేయడం వల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, విద్యార్థులపై కూడా మానసిక ప్రభావం పడుతుంది. ప్రస్తుత ప్రభుత్వం చట్ట పరిధిలో ఈ భూములను క్రమబద్ధీకరించాలని నిర్ణయించడం, ఒక దశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే కాకుండా, విద్యా రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ సంస్థ ఆ భూముల్ని కాలేజీ అవసరాలకు కాకుండా రియల్ ఎస్టేట్‌కు వాడితే వెనక్కి తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఎలాగూ ఉంటుంది.

## మూసాపేటలో ఉచిత వైద్య శిబిరం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ నాయకుడు ఎన్ఎస్ యుఐ సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మూసాపేట డివిజన్లోని బస్తీలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య ,తూము మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కెనడాపై 100 శాతం టారిఫ్ లు... ట్రంప్ వార్నింగ్

చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవన్న ట్రంప్
కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని వెల్లడి చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామన్న కార్నీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు.
కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా



(అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు. ఒకవేళ చైనాతో కెనడా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, కెనడా నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై 100 శాతం టారిఫ్ లు విధిస్తానని హెచ్చరించారు. చైనా కెనడాను మింగేయడమే కాకుండా, వ్యాపారాలను, సామాజిక నిర్మాణాన్ని, జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ హెచ్చరించారు.
ఇదిలా ఉండగా, చైనాతో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు కెనడా ప్రధాని కార్నీ ఇటీవల ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. కెనడా ఆహార ఉత్పత్తులపై చైనా విధిస్తున్న తక్కువ సుంకాలకు ప్రతిగా, చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు అంగీకరించామని కార్నీ వెల్లడించారు.
అదేవిధంగా అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కెనడా ప్రధాని కార్నీపై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

## అతిరుద్ర మహాయజ్ఞం.. లోక కల్యాణార్థం ఆధ్యాత్మిక వైభవం

**– వికారాబాద్ నందు ద్వితీయ సంవత్సరం హోమము ప్రారంభం**





**భారతీయ వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి, జనవరి:25,**
లోక కల్యాణాన్ని ఆకాంక్షిస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం వికారాబాద్ పట్టణంలో అత్యంత వైభవంగా అతిరుద్ర మహాయజ్ఞం నిర్వహించేందుకు ఆధ్యాత్మిక సేవా మండలి గంగవరం సర్వం సిద్ధం చేశారు. పట్టణంలోని చిగుళ్లపల్లి గ్రౌండ్ వేదికగా జనవరి 25, ఆదివారం ఈ ఆధ్యాత్మిక క్రతువు ఘనంగా ప్రారంభమైంది. వారం రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుక
జనవరి 25 నుండి 31 వరకు వారం రోజుల పాటు ఈ యజ్ఞం కొనసాగనుంది. ఈ రోజు ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజూ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య రుద్ర యాగాలు, హోమాలు, రుద్రాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధల తో నిర్వహించనున్నారు.యజ్ఞానికి సంబంధించిన ఏర్పాట్లను ఆధ్యాత్మిక సేవా మండలి సభ్యులు ఇప్పటికే పూర్తి చేశారు. వికారాబాద్?తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాయజ్ఞాన్ని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## నెయ్యి స్కాం : జంతువుల కొవ్వు గురించి చెప్పకపోతే కల్తీ కాదా?

నెయ్యి స్కాంలో సీబీఐ సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది. అందులో జంతువుల కొవ్వు కలసిందని చెప్పలేదని కల్తీ రాయుళు రెచ్చిపోతున్నారు. కానీ పూర్తి స్థాయిలో కల్తీ జరిగిందని సిట్ తేల్చిందన్న విషయాన్ని మాత్రం వారు చెప్పడం లేదు. దాన్ని అంగీకరిస్తే.. ఈ కల్తీని అంగీకరించినట్లే. ఇప్పుడు శిక్షకు రెడీ కావాల్సి ఉంది. నిజానికి హిందూభక్తుల మనోభావాల కోసమే కొన్ని అంశాలను సీబీఐ సిట్.. బహిరంగపర్చలేదని చెబుతున్నారు.

**టీటీడీ చరిత్రలో చీకటి అధ్యాయం**

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి పవిత్ర నైవేద్యం లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన అపచారం ఇప్పుడు యావత్ హిందూ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలనలో భక్తి కంటే వ్యాపారానికే పెద్దపీట వేస్తూ, స్వామివారికి



సమర్పించే నెయ్యి విషయంలో జరిగిన ఘోరమైన కల్తీని సెట్ నిర్ధారించడంతో భక్తుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, కొందరి జేబులు నింపుకోవడం కోసం హిందువుల నమ్మకాన్ని తాకట్టు పెట్టడం శతాబ్దాల తిరుమల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం.

**ల్యాబ్ రిపోర్టుల సాక్షిగా.. నమ్మలేని నిజాలు**

గుజరాత్ ల్యాబ్ రిపోర్టులో జంతువుల కొవ్వు కలిసిందని తేలినా, ఇంకా బుకాయిస్తున్న వైకాపా నేతల తీరు భక్తుల పుండు మీద కారం చల్లినట్లుగా ఉంది. సిట్ దర్యాప్తులో కేవలం కల్తీ నెయ్యి సరఫరా మాత్రమే కాదు, నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్‌తో తయారు చేసిన నెయ్యిని కూడా వాడారని ఆధారాలతో సహా బయటపడుతోంది. ఏ ఏ కంపెనీల నుండి నెయ్యి వచ్చింది.. ఏ ఏ లెక్కలు మాయం చేశారు.. అన్నది ఇప్పుడు స్పష్టమవుతోంది. జంతువుల కొవ్వు కలవలేదు కదా అని వాదిస్తున్న నేతలు, అసలు కల్తీ నెయ్యిని వాడటమే స్వామివారికి చేసిన ద్రోహం కాదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో సిట్ హిందూ భక్తుల మనోభావాల కోసం కొన్ని విషయాలను రహస్యంగా ఉంచినట్లుగా మనం అర్థం చేసుకోవచ్చు.

**ఐదేళ్ల పాటు సాగిన అపవిత్రం**

ఐదు సంవత్సరాల పాటు తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టిస్తూ, భక్తుల మనోభావాలతో ఆడుకున్న తీరు క్షమించరాని నేరం. పవిత్రమైన నెయ్యిని కాకుండా, రసాయనాలు కలిపిన నూనెలను, కల్తీ పదార్థాలను వాడటం ద్వారా కోట్లాది మంది హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీసినట్లయింది. ఇది కేవలం ఒక టెండర్ అవినీతి కాదు, సనాతన ధర్మంపై జరిగిన దాడి. కల్తీ జరిగిందని ఇప్పుడు పరోక్షంగా ఒప్పుకుంటున్న నేతలు, చేసిన పాపానికి సమాధానం చెప్పుకోక తప్పదు. చట్టపరమైన విచారణలో దోషులకు శిక్ష పడుతుందో లేదో కానీ, ఆ ఏడుకొండల వాడి దర్బారులో మాత్రం శిక్ష తప్పదని భక్తులు బలంగా నమ్ముతున్నారు. హిందువుల అత్యంత పవిత్రమైన ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి, దేవుడు ఖచ్చితంగా శిక్షిస్తాడని అందరి బలమైన నమ్మకం.

## విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**– ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకున్న కేంద్రం**
**– రోజ్‌గార్ మేళాలో మంత్రి శ్రీనివాస వర్మ**

విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు.
సాగర్ మాల కన్వెన్షన్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ
సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కుకార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు . మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం ఉందని.. మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. సినీ గ్లామర్‌కు మించిన స్టార్ ప్రధాని నరేంద్రమోదీ అని అభివర్ణించారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక.. ఉద్యోగాల భర్తీకి మిషన్ మోడ్‌లో ముందుకు వెళు న్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 17 రోజ్‌గార్ మేళాలు నిర్వహించినట్లు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి సంబంధించిన స్థలాన్ని కైవసం చేసుకుంటుంది...

**– టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రజా ప్రయోజనాల కోసం వదిలిన గజం స్థలాన్ని కూడా ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో కబ్జాకు గురైన సుమారు ఎకరం స్థలాన్ని హైడ్రా గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. గత ప్రభుత్వంలోని నాయకులు కొంతమంది గుండాలు పార్కు స్థలాన్ని కబ్జా చేసి రూములు వేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది అన్నారు. ఈ సమస్యను స్థానికులు రమేష్ కి విన్నవించడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పార్కు స్థలాన్ని కాపాడాలని అధికారులు ఆదేశించడంతో హైడ్రా చర్యలు తీసుకుని కబ్జాలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారు. దీనిపై స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతుందనీ ఆదివారం పార్క్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి రమేష్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పార్కు స్థలాన్ని రక్షించేందుకు తమకు



అండగా నిలిచినందుకు అభినందించారు. కాలనీలోని మౌలిక సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్ లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు సైతం కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా హైడ్రా సహాయంతో తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు పార్కులు చెరువులు కుంటలు కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు సాక్ష్యం అన్నారు. అంతకు ముందు కెపిహెచ్బి కాలనీ సిక్స్



ఫేస్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అక్కడ అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వాహకులను అభినందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినోద్ ఆయా పార్కుల్లో ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య ,శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకలు బాధ్యులైన ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు

అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ప్రసాదం బుట్టలపై ఎలుకలు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు త్రిమూర్తులు, రాజు అనే ఇద్దరినీ విధుల నుంచి తొలగించారు. అంతేకాకుండా ప్రసాదం కౌంటర్లోకి ఎలుకలు చొరబడకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. కౌంటర్‌పై నుంచీ ఎలుకలు ప్రవేశించకుండా సీలింగ్ కూడా నిర్మించాలని నిర్ణయించారు. అన్నవరం దేవస్థానంలో భక్తులకు విక్రయించే ప్రసాదాల విషయమై ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ప్రసాదాలు విక్రయించే బుట్టల్లో యథేచ్ఛగా ఎలుకలు తిరుగుతున్నా.. ఆలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి ఉందని భక్తులు ఆరోపించారు.. ఇటీవల కొందరు భక్తులు అన్నవరం హైవేపై ప్రసాదాలు కొనుగోలు చేస్తూ.. ఈ విషయమై ప్రశ్నించగా సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రతిస్పందించారు. ఈ వ్యవహారంపై అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 26, 2026

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ** ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అందులో భాగంగా వేములవాడ పట్టణంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెక్కపల్లి చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో రాదాబాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగిందని, ఓటింగ్ పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ (డీటీ) సురేష్, ఆర్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఉమా శంకర్



**భారతీయ వెలుగు అందోలు (జనవరి 25)**
అందోలు జోగిపేట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నుండి అశావాహులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉమాశంకర్ తన ప్రచారాన్ని కోనసాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకున్నాయని. బీఆర్ఎస్ పార్టీ టికెట్ తనకే కాయమని ఆయన అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఉమాశంకర్ మాట్లాడుతూ.. 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు సభ్యుల మద్దతుతో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే జరిగాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన దాకలాలు లేవని అన్నారు. జర్నలిజం లో తనకు ఉన్న అనుభవంతో అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో తన 2 వ వార్డ్ ని అభివృద్ధి లో నెంబర్ వన్ వార్డ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేసారు.

## ఆయుష్ ఆరోగ్య మందిర్ లో 100 సూర్య నమస్కారాలు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా యోగ శిక్షకులచే యోగ గురువు ఎలిగేటి కృష్ణ 100 సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజు సూర్య భగవానుడి యొక్క అనుగ్రహము , తేజస్సు, మానసిక సమస్యలు పోగొట్టడానికి, మనిషి యొక్క సానుకూల శక్తిని పెంపొందించడానికి సూర్య భగవానుడి యొక్క శక్తి నిరంతరం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ రథసప్తమి రోజు సూర్య భగవానుడికి ఆరాధన చేస్తే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు సూర్య భగవానుడికి పూజ చేయడం వల్ల పాపాలు నశించి మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిలం శ్రీహరి, సనుగుల రవీందర్, ర్యాకం శ్రీనివాస్,పంపరి కృతిక్, పంపరి కౌశిక, గోడ్డి నైనశ్రీ, ర్యాకం హరిణి పాల్గొన్నారు.

## ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు విరాళం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఆదివారం హన్మకొండ జిల్లాకు చెందిన చింతల క్రాంతి కుమార్-శ్రీలక్ష్మి దంపతులు 1,00,116/- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఒన్నారం భాస్కర్, రుద్ర సమీరా ఉన్నారు.

## ఎన్నికల్లో యూటీపీఎం, ఎన్సీపీ కలిసి పోటీ



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 25:**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవమెంట్ (యూటీపీఎం) వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కలిసి 5 ఉమ్మడి జిల్లాలు కరీంనగర్, నిజామాబాదు, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో పని చేయుటకు పొత్తుకు తీర్మానం చేసుకున్నారు. ఎన్సీపీ నాయకులు, కార్యకర్తలు యూటీపీఎం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి ఎన్నికలలో ఎన్సీపీ అభ్యర్థులను, యూటీపీఎం నుండి పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించుటకు సహకరించుకోవాలని తీర్మానించారు. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్సీపీ గుర్తు గడియారంపై పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుని జెండా ఎగురావేస్తమామని ధీమా వ్యక్తం చేసారు. యూటీపీఎం అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎన్సీపీ, యూటీపీఎం సత్తా చాటుతుందని కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ నాయక్, గాలి రమేష్ యాదవ్, కేంసారం సమ్మన్న, పోతిరెడ్డి నాగకృష్ణ, జంగ కొమురయ్య, గడ్డి ఐలయ్య, భాస్కర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి పార్టీలో చేరండి..
# మహేశ్ గౌడ్‌కు కవిత ఆఫర్!!

**భారతీయ వెలుగు హైదరాబాద్, జనవరి**
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు.
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను జాగృతి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానంటూ ఆఫర్ చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత మాట్లాడారు.



### కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ..

తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారని కవిత అన్నారు. అసలు తానెందుకు కాంగ్రెస్‌లో చేరతాను.. అంటూ ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా.. అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతి పార్టీ ఎదుగుతుందని మహేష్ గౌడ్ జీర్ణించుకోలేక పోతున్నాడని అందుకోసమే తప్పుడు ఆరోపణలు చేయడం అలవాటైందన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీ భవితవ్యం తేలపోతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రజలు వారి మాయమాటలను నమ్మే స్థితిలో లేరని ధ్వజమెత్తారు.

## మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహనుమంతరావు

**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో**
**– పలు పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు**







**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాపేట ప్రతినిధి జనవరి 25**
మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు మెదక్ సొసైటీ మాజీ చైర్మెన్,మాజీ కౌన్సిలర్ చింతల నర్సింలు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి అంజయ్య తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అప్పుడు మంత్రిగా ఉన్న హరీష్ రావ్ హవేలి ఘనపూర్ మండలం సర్దన వద్ద మంజీరా నది నుంచి, కొల్చారం మండలం కొంగోడ్ వద్ద హల్దీ వాగు నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. హరీష్ రావు మెదక్ జిల్లాలో ఇసుక అమ్ముకుంటే, ఆయన బావ మరిది కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో నుంచి పెద్ద మొత్తంలో ఇసుకతరలించిఅమ్ముకున్నారనిధ్వజమెత్తారు.బీఆర్ఎస్ప్రభుత్వహయాములోమెదక్నుంచిఅనేకప్రభుత్వకార్యాలయాలను సిద్దిపేట తరలించారని, వాటన్నింటిని మళ్లీ మెదక్ తీసుకొస్తేనే ఆయనకు గౌరవిస్తామని, లేకుంటే ఇక్కడ తిరగకుండా అడ్డుకునే పరిస్థితి ఉంటుందన్నారు.
మెదక్ జిల్లా పరిధిలో ప్రతి మున్సిపాలిటీల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందాని, దరఖాస్తు చేసుకున అభ్యర్థుల లిస్ట్ గాంధీ భవన్ కు పంపి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఇంచార్జిలను సంప్రదించి నాలుగు మున్సిపాలిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గెలుపు గుర్రాలకే టికెట్టు ఇవ్వడం జరుగుతుందాని అన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో సీనియర్లకు పోటీ చేసే అవకాశం దొరక్క పోతే వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామనిభరోసాఇచ్చారు,మన ప్రభుత్వసంక్షేమపథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లి, ప్రజల ఆశీస్సులతో భారీ విజయాన్ని నమోదు చేద్దాం. ప్రజా సమస్యల పరిష్కారమే మన ఎజెండాగా ముందుకు సాగుదాం! ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరశురామ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు హఫీజ్ ఉద్దీన్, మ్యాడమ్ బాలకృష్ణ, మధుసూదన్ రావు, రాగి అశోక్, బొద్దుల కృష్ణ, బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో ,టిజిఓ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ లాల్ కి ఘన సన్మానం



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 25**
డిప్యూటీ తాసిల్దార్ నుంచి ఐఏఎస్ వరకు కరీంనగర్ గర్వంగా భావించే గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ కు ఘన సన్మానం.
డిప్యూటీ తాసిల్దార్ గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగి, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) స్థాయి దాటి ప్రతిష్టాత్మక ఐఏఎస్ హోదా సాధించిన కరీంనగర్ జిల్లాకు గర్వకారణమైన అధికారి గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, టీఎన్జీవో--టీజీవో ఆధ్వర్యంలో స్థానిక ఫిలిం భవన్?లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గజమాలలు, శాలువాలతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఉద్యోగ సంఘాల నాయకులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ--- గాజుల శ్యాం ప్రసాద్ లాల్ డిప్యూటీ తాసిల్దార్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ఐఏఎస్ హోదా సాధించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆపద్బాంధవుడిగా, శ్రేయోభిలాషిగా సేవలందించిన ఆయన, ఉద్యోగులందరికీ ఒక ఐకాన్, లెజెండరీ నాయకుడుగా మారారని కొనియాడారు. ఎంత పెద్ద స్థాయికి చేరినా తన మూలాలను, తన జిల్లాను, కరీంనగర్ ఉద్యోగులను మరవకుండా అందరివాడిలా ఉంటూ అందరి మనసులు గెలుచుకున్నారని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు, మడిపల్లి కాళీ చరణ్, ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, సందీప్ రావు, నాగుల అనిల్, పూర్ణచందర్ రెడ్డి, సత్యం, కొండల్ రెడ్డి, రామ్మోహన్, సత్యం శీను మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసన్న,
రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు వెంకట్రెడ్డి, విజయ్ పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 30 మంది యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన

**– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**భారతీయ వెలుగు విభూతి మాసాయిపేట ప్రతినిధి జనవరి 25**
మెదక్ జిల్లానర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ 1వ వార్డు జగన్నాధ రావు కాలనీ కి చెందిన ఆజం, అస్లాం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 30 మంది యువకులు చేరడం జరిగింది, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మున్సిపల్ కి ఎన్నికల అభ్యర్థిగా నిలబడే వారికి వెన్నలుపు ఉంటూ గెలుపు కోసం ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిస్వాన్, మినికె రాజు , ఉమర్, మాచునూరి రాజు యాదవ్ , రాజేష్ రావు, సుధీర్ గౌడ్, హరీష్ ,నజీర్ ఉద్దీన్, అజ్మల్ అలీ,రవి శంకర్ , అప్పు ,ఇలియాస్ ఖాన్,రావూఫ్, రసన్,మన్సూర్, ఈతేశం, అక్బర్ , జాంఫీర్, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 26, 2026

# ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ముగిసిన జాతీయ పులుల అంచనా లెక్కింపు (ఏ.ఐ.టీ.ఈ-2026)

– వన్యప్రాణి సంరక్షణలో భాగస్వాములైన ఎన్జీవోలు, వాలంటీర్లు మరియు మహిళలు విద్యార్థులు.

**భారతీయ వెలుగు -ఖమ్మం:**
ఖమ్మం అటవీ శాఖ పరిధిలో గత ఏడు రోజులుగా అత్యంత క్రమశిక్షణతో, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించిన 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీయూ) - 2026' క్షేత్రస్థాయి గణన శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల జనవరి 19న ప్రారంభమై 25 వరకు కొనసాగిన ఈ బృహత్తర కార్యక్రమంలో అటవీ శాఖ యంత్రాంగంతో పాటు పౌర సమాజం, ముఖ్యంగా పర్యావరణ ప్రేమికులు మరియు యువత పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు.

### సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన



ఖమ్మం, తల్లాడ, సత్తుపల్లి, కరపల్లి మరియు మధిర రేంజ్?ల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఈ సర్వే నిర్వహించబడింది. ఏడు రోజుల పాటు వాలంటీర్లు, అటవీ సిబ్బంది కలిసి వృక్షజాలం, జంతుజాలం మరియు వాటి ఆవాసాలపై విస్తృతమైన పరిశోధనలు చేశారు. ఈ గణనలో కేవలం జంతువులనే కాకుండా, అడవిలోని జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే వానముడులు, ఔషధ మొక్కలు, గడ్డి భూములు మరియు నెక్టార్ హోస్ట్ మొక్కలను కూడా శాస్త్రీయంగా గుర్తించారు.



### సాంకేతికతతో వన్యప్రాణుల జాడలు

వన్యప్రాణుల ఉనికిని గుర్తించేందుకు ఆధునిక 'ఎం-స్ట్రైప్స్' యాప్ ను వినియోగించారు. జంతువుల మలం (స్కాట్), మూత్ర, పాదముద్రలు (పగ్?మార్క్స్), గీతలు, ఈకలు మరియు శబ్దాల ఆధారంగా డేటాను నమోదు చేశారు.

– గుర్తించిన జంతుజాలం: చిరుతలు, అడవి పందులు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పిల్లులు, ఇండియన్ ఫాక్స్, ముంగిసలు మరియు వివిధ రకాల సరీసృపాలను గుర్తించారు.

– పక్షిజాలం: నెమళ్లు, లాఫింగ్ డవ్స్, సర్పెంట్ ఈగిల్స్, జంగిల్ బాబ్లర్ వంటి పక్షులను ప్రత్యక్షంగా మరియు వాటి కూతల ద్వారా వాలంటీర్లు నమోదు చేశారు.

### మహిళా శక్తి మరియు వాలంటీర్ల చురుకైన పాత్ర

ఈసారి సర్వేలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన వాలంటీర్లు పాల్గొనడం విశేషం. ముఖ్యంగా మహిళా విద్యార్థులు అటవీ ప్రాంతాల్లోని కఠిన పరిస్థితులను, కొండ ప్రాంతాలను అధిగమించి క్షేత్రస్థాయిలో అటవీ శాఖకు సహకరించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఓరుగల్లు వైల్డ్?లైఫ్ సొసైటీ (డాబ్లూ) వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సాంకేతిక సహకారాన్ని అందిస్తూ సర్వే పారదర్శకంగా జరిగేలా కృషి చేశారు.

### ఖమ్మం జిల్లా ఐఖీూ గారి అభినందనలు

సర్వే ముగింపు సందర్భంగా వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేసిన ఖమ్మం జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ.ఎఫ్.ఎస్., గారు మాట్లాడుతూ.. "వన్యప్రాణి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుని కర్తవ్యం. ఈ సెన్సస్ సందర్భంగా అటవీ శాఖ సిబ్బందితో భుజం భుజం కలిపి ఎన్.జి.ఓ. లు కలిసి పని చేస్తే ఎంతో అటవీ పురోగతి సాదిస్తుందని, ఈ సందర్భంగా కృషి చేసిన వాలంటీర్ల పర్యావరణ స్పృహ అభినందనీయం. ఈ ఏడు రోజుల డేటా భవిష్యత్తులో పులుల సంరక్షణకు మరియు అటవీ సుస్థిరతకు కీలకమైన ప్రణాళికలు రూపొందించడానికి దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు మరియు వాలంటీర్లు పాల్గొని, వన్యప్రాణి సంరక్షణకై తమ నిబద్ధతను చాటారు.

# ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి చేతుల మీదుగా వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రధానం

**భారతీయ వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**
సైనిక్?పురి జీబీఆర్ స్పోర్ట్స్ సెంటర్ లో మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రణవీర్ అండ్ శ్రేయాస్ వాలీబాల్ అకాడమీ టోర్నమెంట్ నేడు ఘనంగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి గారు విజేతలకు ట్రోఫీని అందజేశారు.

**క్రీడలు క్రమశిక్షణకు మార్గాలు: శాంతి స్వరూప్ రెడ్డి**
ఈ సందర్భంగా శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి గారు సభను ఉద్దేశించి ప్రసంగించారు.





ఆయన మాట్లాడుతూ.. "విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రాధాన్యతనిస్తుంది. నేటి పోటీలో క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి అభినందనీయం," అని కొనియాడారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత క్రీడాకారులకు మంచి వేదికలని ఆయన పేర్కొన్నారు.
హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో ఈసీఐఎల్ స్పోర్ట్స్ క్లబ్ ఘనవిజయం సాధించింది. ముఖ్య అతిథి శాంతి స్వరూప్ రెడ్డి గారి చేతుల మీదుగా కెప్టెన్ శ్రవణ్ మరియు జట్టు సభ్యులు విజేత ట్రోఫీని అందుకున్నారు.

**బహుమతులు అందుకున్న జట్టు సభ్యులు:**
**కెప్టెన్: శ్రవణ్**
**వైస్ కెప్టెన్: తిరుమల్**
**సభ్యులు: గోపాల్, రాజీవ్, రాజశేఖర్, ప్రశాంత్, యువరాజ్.**
ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, వేణారామ్, హీరాలాల్ చౌదరి, అశోక్, లింగం, బాబులాల్, వెంకట్, బాలు తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఆర్టిఐ కమిషనర్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**





వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర (ఆర్టిఐ) సమాచార కమిషనర్ పి.వి శ్రీనివాసరావు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కమిషనర్ ను భీమేశ్వర వసతి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

– అతివేగమే ప్రమాదాలకు మూలకారణం
– క్యాబ్, ఆటో డ్రైవర్లకు విస్తృత అవగాహన సదస్సు
– హుజురాబాద్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్:జనవరి 25**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో మోటార్ క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులకు విలువైన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగం తగ్గితేనే ప్రాణాలు నిలుస్తాయన్న సత్యాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి అని హెచ్చరించారు. ముందుగానే ప్రయాణం ప్రారంభించి, తొందరపాటు లేకుండా క్షేమంగా గమ్యాన్ని చేరుకోవడమే ఉత్తమ మార్గమన్నారు.
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలు తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తాయని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను గమనిస్తూ, సహనంతో వాహనం నడపాలని సూచించారు. డ్రైవర్లు తమ పక్కన అదనంగా ఎవరినీ ఎక్కించుకోకూడదని, మలుపులు, రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా వాహనాన్ని నెమ్మదిగా నడపాలని తెలిపారు.



సరైన హారన్ వినియోగం, రాత్రి వేళ ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు హెడ్ లైట్?ను డిప్ చేయడం వంటి చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని అన్నారు. నిర్ధారిత స్థలాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని, రాత్రి వేళ వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పార్కింగ్ లైట్లు వేయాలని సూచించారు.
వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, పక్కవారితో సంభాషణలు చేయకూడదని, మలుపు తిరిగేటప్పుడు లేదా వాహనం నిలుపుతున్నప్పుడు చేతి సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలని చెప్పారు. మోటార్ క్యాబ్?లు, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదాలకు ఆహ్వానం పలకడమేనని హెచ్చరించారు.
మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ట్యాక్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి రికార్డులు ఎప్పుడూ వాహనంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు.
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణరక్షణ సాధనమని తెలిపారు. వాహనదారులు బయటకు వెళ్లినప్పుడు ఇంట్లో తమ కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని భావోద్వేగంగా చెప్పారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం మొత్తం అనాధలా మారుతుందని హెచ్చరించారు.
కాబట్టి రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడికి రోడ్డు భద్రతపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ట్రాన్స్?పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న సేవలో ప్రముఖులు





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని ఆదివారం నూతనంగా కన్ఫామ్ ఐఏఎస్ అధికారిగా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనం గావించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్టుకు ఆదివారం హైదరాబాద్ నార్సింగ్ కు చెందిన మారం సాయి శ్రీతారెడ్డి, గురజాల విభావరి రెడ్డి, కణతాలా అతిరత్ రెడ్డి కుటుంబ సభ్యులు 1,60,000/- విరాళంగా అందజేశారు. శాశ్వత అభిషేకాల కోసం రూ.30,000/- విరాళం అందించారు. అలాగే హైదరాబాద్ చిక్కడపల్లికి చెందిన వెన్నెల సుజాత- నవీన్ కృష్ణ దంపతులు రూ. 51,116/- విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిత్యాన్నదాన పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, ఒన్నారం భాస్కర్, రుద్ర సమీరా ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు విశిష్ట గౌరవం

– ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు

**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 25**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.
హైదరాబాద్?లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.
ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.




ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు.
ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పెండ్లి కుమారుడిని ఆశీర్వదించిన మంత్రి..



**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శీను నాయకుడి కుమార్తె వివాహానికి హాజరై పెళ్లి కుమారుని ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ లోని బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఖయ్యూమ్ కుమార్తె వివాహ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వివాహ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ పెండ్లి కుమారుడిని ఆశీర్వదించారు. దీంతో వారి కుటుంబ సభ్యులంతా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ మేనియా..రిపబ్లిక్ డే రోజే ఎన్నికల షెడ్యూల్!

**- రిపబ్లిక్ డే రోజే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే చాన్స్?**
**- నెలాఖరు నుంచే నామినేషన్లు.. ఫిబ్రవరి 15లోపు ప్రక్రియ పూర్తి**
**- రిజర్వేషన్ల ఖరారుతో మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల వద్ద ఆశావహుల క్యూ**
**- ఫిబ్రవరి 1న అమెరికా నుంచి రానున్న సీఎం.. ఆ వెంటనే జిల్లాల బాట**
**- ప్రచారంలో మంత్రులు.. ఏర్పాట్లలో అధికారులు**

సంగారెడ్డి జిల్లా/భారతీయ వెలుగు/జనవరి 25.

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ మేనియా మొదలైంది. పట్టణ పోరుకు రంగం సిద్ధం కావడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. వార్డులవారీగా రిజర్వేషన్లు ఖరారు కావడం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు రావడంతో ఎన్నికల నిర్వహణకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. రిపబ్లిక్ డే (జనవరి 26) రోజే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దానికి తగ్గట్టుగా నెలాఖరు నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించి, ఫిబ్రవరి 15వ తేదీలోపు పోలింగ్, కౌంటింగ్ సహా మొత్తం ఎన్నికల తంతును ముగించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం పక్కా ప్రణాళికను రూపొందించింది. ఒకవైపు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణలో నిమగ్నం కాగా, మరోవైపు మంత్రులు అప్పుడే ప్రచార పర్వంలోకి దిగిపోవడంతో మున్సిపల్ ఎలక్షన్ హీట్ మొదలైంది.
పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు కావడంతో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్?ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పంచాయతీ ఎన్నికల రిజల్ట్?ను రిపీట్ చేయాలని అధికార పార్టీ చూస్తున్నది. పట్టణంలో బలంగా ఉన్నామనే సంకేతాలు పంపేందుకు ప్రతిపక్షాలు రెడీ అవుతున్నాయి.

**మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు**

మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల చిక్కుముడి వీడడంతో టికెట్ల వేట మొదలైంది. తమ సామాజిక వర్గానికి అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చిన వార్డుల్లోని ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతల నివాసాలు ఆశావహులు, వారి అనుచరులతో కిటకిటలాడుతున్నాయి. టికెట్ కోసం పైరవీలు, సిఫార్సులతో నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ముఖ్యంగా అధికార పార్టీలో పోటీ తీవ్రంగా ఉండటం.. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారింది.ఎవరికి టికెట్ ఇచ్చినా మరొకరు రెబల్?గా మారే ప్రమాదం




ఉండటంతో, అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం నేతలకు సవాలుగా మారింది. అటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా బలమైన అభ్యర్థుల కోసం వేట సాగుతున్నది. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, ఎలాగైనా క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తున్నది. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. హార్వర్డ్ బిజినెస్ స్కూల్?లో సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 1న హైదరాబాద్?కు చేరుకోనున్నారు. ఆయన వచ్చాకే ఎన్నికల ప్రచారంలో మరింత జోష్ పెంచేలా పార్టీ వర్గాలు షెడ్యూల్ రూపొందిస్తున్నాయి. రేవంత్?రెడ్డి వచ్చిన వెంటనే వరుసగా జిల్లాల పర్యటనలు చేపట్టేలా ప్రణాళిక సిద్ధమైంది. భారీ బహిరంగ సభలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ పర్యటనలు ఉండనున్నాయి. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్నారు.

**జెట్ స్పీడ్‌తో ఎన్నికల షెడ్యూల్**

ఎన్నికల నిర్వహణకు సమయం తక్కువగా ఉండటంతో అధికార యంత్రాంగం పరుగులు పెడుతున్నది. జనవరి 26న షెడ్యూల్ విడుదల చేసి, కేవలం 15 నుంచి 20 రోజుల వ్యవధిలోనే మొత్తం ప్రక్రియను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ నెలఖారు నుంచే నామినేషన్ల స్వీకరణ మొదలుపెట్టి, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణకు గడువు ఇచ్చి ఫిబ్రవరి 14 కల్లా ఫలితాలు కూడా వెల్లడించేలా షెడ్యూల్ ఉండబోతున్నట్లు సమాచారం. శివరాత్రి, రంజాన్ ఉపవాసాల కంటే ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది నియామకం, ఓటర్ల జాబితా సవరణలాంటి అంశాలపై మున్సిపల్ శాఖ, ఎన్నికల సంఘం అధికారులు నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్కడా న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త పడుతూనే.. చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడానికి సమయం దగ్గర పడుతుండటంతో మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో బిజీబిజీగా గడుపుతున్నారు. షెడ్యూల్ రాకముందే నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరిస్తూ మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని వ్యూహాలు రచిస్తున్నారు.

## మందాపూర్ గ్రామ పూజారి మృతికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి:

సంగారెడ్డి జిల్లా/కొండాపూర్ మండల్/భారతీయ వెలుగు/జనవరి 25.



కొండాపూర్ మండలం మందాపూర్ గ్రామంలోని పరమేశర ఆలయ పూజారి లిలిపరమేశ్వర్ స్వామి లిమృతి చెందడంతో విషయం తెలుసుకున్న లిలిసంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్ లివారి పార్థివ దేహానికి పూలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే గారు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొండాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్,శ్రీధర్ రెడ్డి, నాగేష్, జగదీష్, సంగారెడ్డి, శ్రీశైలం, శ్యామ్, సాయిరెడ్డి, హరి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా భరోసా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం.

సంగారెడ్డి జిల్లా/భారతీయ వెలుగు/జనవరి 25.



నేషనల్ గర్ల్ చైల్డ్ డే ను పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాల, బోధి పాఠశాలల నుండి వచ్చిన బాలికలకు వారి హక్కులు, రక్షణ, విద్య, ఆరోగ్యం మరియు సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించారు
ఈ సందర్భంగా భరోసా కేంద్రం సిబ్బంది మాట్లాడుతూ, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల హింసను నివారించేందుకు సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలికలకు చట్టపరమైన రక్షణ, మానసిక సహాయం మరియు న్యాయ సహాయం అందించడంలో జిల్లా భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా బాలికల కోసం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని, తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా భరోసా డి.సి.ఆర్.బి ఎస్ ఐ కావేరి, భరోసా కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదవాలి... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**- కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ**
**- విద్యార్థులతో కలిసి భోజనం సౌకర్యాలపై ఆరా**

సంగారెడ్డి జిల్లా/భారతీయ వెలుగు/. జనవరి 25



విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉద్బోధించారు. నారాయణఖేడ్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు.విద్యార్థులకు భోజన సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యంగా ఉందని, మెనూ ప్రకారమే అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు.డైనింగ్ హాల్ లేకపోవడంతో భోజన సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, లక్ష్యంతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నారాయణఖేడ్ పట్టణంలోని అర్బన్ ఫారెస్ట్‌ను పరిశీలించారు. స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి వసతి సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రంథాలయంలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ - 2026 రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా వైకుంఠ పురం టెంపుల్, పెప్సీ.కంపెనీలో అవగాహన కార్యక్రమం

**: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి**

సంగారెడ్డ జిల్లా/ భారతీయ వెలుగు జనవరి 25.



అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత 9 వ రోజు అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి సంగారెడ్డి వైకుంఠపురం దేవాలయాన్ని సందర్శించి భక్తులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లలో సీట్?బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో సెల్?ఫోన్ వినియోగించకూడదని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడింగ్, రాంగ్ పార్కింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. అలాగే ఇండికేటర్ల వినియోగం, డిప్పర్ లైట్ల సరైన ఉపయోగం, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవాలయ నోటీస్ బోర్డులపై ట్రాఫిక్ అవగాహన పోస్టర్లను అంటించి, భక్తులకు ట్రాఫిక్ నియమాలపై పాంప్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది భక్తులు, దేవాలయ నిర్వాహకులు మరియు ప్రధాన పూజారి శ్రీ వరదాచార్యులు గారు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్న వారందరూ రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ (రోడ్ సేఫ్టీ ప్లెడ్జ్) చేశారు.

# రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యత తెలుపుతూ ఓటే వజ్రాయుధం ఉమ్మడి

మెదక్ జిల్లా/భారతీయ వెలుగు/జనవరి 25. తే

అని నినాదంతో ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని మెదక్ జిల్లాలో 16వ జాతీయ ఓటర్ అవగాహన ర్యాలీ
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్, పోలీస్ యంత్రాంగం అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు.ఓటు ప్రాముఖ్యత తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ నుంచి ప్రారంభమై ప్రభుత్వ బాలుర పాఠశాల జూనియర్ కళాశాల మైదానం వరకు కొనసాగింది అనంతరం ఓటు హక్కు పై కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ



నిర్వహించి సీనియర్ సిటిజన్స్ ను శాలువాలతో సన్మానించారు, 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సిందిగా బ్యాడ్జీలు అందించారు. పంచాయతీ ఎన్నికలలో అత్యంత పోలింగ్ శాతం నమోదుకు కృషిచేసిన పంచాయతీ కార్యదర్శులను, బిఎల్ఓ లను మెమొంటోళ్లు సర్టిఫ సత్కరించారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి చర్చ**

భారతీయ వెలుగు, అమ్రాబాద్ మండల



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని మన్ననూర్ గ్రామంలో బిజెపి నాయకులు మరియు గ్రామ ప్రజలు టీవీలో ప్రసారమయ్యే 130 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొన్ని కొత్త విషయాలు తెలుసుకోవడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు మరియు పథకాలు రైతు సంక్షేమం గురించి అదేవిధంగా భారత సైనికుల గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పులిజాల శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా దేశంలోని రైతులందరూ లబ్ధి పొందుతున్నారని, సుకన్య యోజన పథకం కింద ఎంతోమంది బాలికలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం వల్లే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిజాల శేఖర్ తో పాటు శ్రీకాంత్, బాలకృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్లలో మళ్లీ నక్సల్స్ కదలికలు

**- అచ్చంపేట నియోజకవర్గ ప్రజల్లో ఆందోళన**



భారతీయ వెలుగు, అమ్రాబాద్ మండల రిపోర్టర్ జి సరిత గత కొన్ని సంవత్సరాలుగా నక్సలైట్ల కార్యకలాపాలకు దూరంగా ప్రశాంతంగా ఉన్న నల్లమలలో అలజడులు మొదలయ్యాయి. శనివారం ఇద్దరు కేంద్ర కమిటీ మావోయిస్టు అగ్ర నేతలు కేంద్ర సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల సాల్మన్ అలియా సంతోష్, నాగరాజు మిలిటరీ ఇన్స్ ట్టర్ టీం కమాండర్ అతని భార్య సంబాటి చతిస్గడ్ రాష్ట్రం సుకుమార్ జిల్లా కిష్టారం సిపిఐ మావోయిస్టు క్యాడర్ డివిసిఎం, పిఎల్జిఏ బెటాలియన్ టు పట్టుబడిన విషయం కలకలం రేపడంతో నియోజకవర్గంలో ఏం జరుగుతుందోనని ప్రజలంతా ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. అరెస్టుతో పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో దండకారణ్యంలో మావోయిస్టు 45 కేంద్రం మొలలు ఉక్కు పాదం మోపుతున్న నేపథ్యంలో వారిలో కొందరు అగ్రనేతలు తప్పించుకొని తెలంగాణ వైపు వచ్చారని , వచ్చినవారు నల్లమలలో పట్టుబడడం చేర్చనీయాంశంగా మారింది. ఈ అగ్ర నేతలు పట్టుబడిన నేపథ్యంలో వారితో పాటు ఈ ప్రాంతానికి చెందిన మరో ముగ్గురు సహకరించారని జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రకటించడం జరిగింది. నల్లమల్ల ప్రాంతంలో మావోయిస్టులకు సేఫ్ జోన్ అని ఎంచుకున్నారా? కొంతకాలం వారు ఇక్కడ రక్షణ కోసమే వచ్చారా? అయినా మార్గం దొరుకుతుంది అనే ఉద్దేశంతో లొంగిపోవడానికి వచ్చి ఈ క్రమంలోనే పట్టుబడి ఉంటారా? పలు రకాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. నల్లమలలో మళ్లీ నక్సలి జానికి తెరలేపాలని వచ్చారా అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పులుల గణనలో పులుల సంరక్షణ సంస్థ "హైటీకాస్"

- వాలంటీర్లకు పలు దశాలలో శిక్షణ



భారతీయ వెలుగు, అమ్రాబాద్ మండల
హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ (హైటీకాస్) స్వచ్ఛంద సంస్థ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ భాగస్వామ్యం తో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ -2026లో పాల్గొంది. హైటీకాస్ ద్వారా 65 వాలంటీర్లు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్?లో 6 రోజుల పాటు మాంసాహార మరియు శాకాహార జంతువుల అంచనా కోసం జనవరి 20 నుండి 25 వ తేదీ వరకు సర్వేలో పాల్గొన్నారు. సమర్థవంతమైన సర్వే కోసం పర్యావరణ మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగించడంపై కేబీఆర్ పార్క్ మరియు అమ్రాబాద్ టైగర్ రిజర్వులో శిక్షణలను నిర్వహించింది. శాకాహారులు మరియు మాంసాహారులను గుర్తించడం, క్షేత్రంలో మాంసాహారుల పరోక్ష సాక్ష్యాలను గుర్తించడం, చెట్లను గుర్తించడం మరియు దాని కూర్పు మరియు మానవుల అంతరాయం, మొబైల్ అప్లికేషన్‌లో సాధారణ సమస్యలు మరియు ఎలా క్రమబద్ధీకరించాలో సిబ్బంది మరియు వాలంటీర్లకు పలు దశలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపురెడ్డి, నల్లమల్ల ల్యాండ్ స్కేప్ కోఆర్డినేటర్ అఖిల్, ఇమాన్యుల్, రీసెర్చ్ అసోసియేట్స్ మరియు శ్రీకాంత్ (రీసెర్చ్ అసిస్టెంట్ ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్) పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ

- గణతంత్ర వేడుకల్లో దేశభక్తిని చాటుదాం

భారతీయ వెలుగు, అచ్చంపేట
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి లో రేపు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం గ్రామం ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ పద్మ గారి కుమారుడు అజయ్, పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. రేపు



ఉదయాన్నే గ్రామంలోని ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుతూ తమ ఇండ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ కుమారునితో పాటు ఉపసర్పంచ్ కాశి, వార్డు సభ్యులు, యువకులు పాల్గొని ప్రజలను మరింత ఉత్సాహపరిచారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు

- తహశిల్దార్ సైదులు ఆధ్వర్యంలో ర్యాలీ

భారతీయ వెలుగు, అచ్చంపేట ఆర్ సి ఇంచార్జ్





నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అచ్చంపేట తహసిల్దార్ సైదులు ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఓటు అనేది రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు కాబట్టి ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఓటు హక్కు ప్రాధాన్యతను చాటుతూ విద్యార్థులు మరియు అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాసిల్దారు సైదులు తో పాటు సిఐ నాగరాజు, ఎంఈఓ జీవన్ కుమార్, ఆర్ఐ శివకుమార్, విద్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతినబూనారు.

# ప్రతిరోజు ఉదయించే సూర్యుడే మా సూర్య దామోదరుడు

- చరాచరజీవులకు ప్రాణదాత, పుడమి పై వికసించిన పద్మాలకు విధాత,

సంగారెడ్డి జిల్లా/ భారతీయ వెలుగు జనవరి 25/ ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్
నిశీధినిచీల్చుకుంటూ వెలుగు రేఖలను ఇచ్చే ఉదయభానుడు, సర్వ రోగాలను దూరం చేసే వైద్యకారుడు, మాఘ శుద్ధ సప్తమి సూర్యభగవానుడు తిథి. సకల జగత్తుకి వెలుగునిచ్చే ప్రతినిధి, తన దిశను ఉత్తరానికి మార్చుకునే తిథియే రథసప్తమిరోజు, మానవాళికి నిత్యం పండుగ రోజు, "జననీ త్వం హి లోకానం సప్తమి సప్తసప్తికే, సప్తవ్యాహృతికే దేవి సమస్తే సూర్యమాతృకే', అని వేడుకుంటే వెలుగై ప్రసాదిస్తాడు, సూర్య భగవానుని



ఆరాధించిన ఏడేడు జన్మల్లో చేసిన ఏడు పాపాలు నశించును, ఏక చక్ర రథంలో ఆరు ఆకులు, ఏడు గుర్రాలు ఉన్న వాహనంపై ఉదహిస్తాడు,చక్రం అంటే ఒక సంవత్సరం, ఆరు ఆకులే ఆరు రుతువులు, ఏడు గుర్రాలే ఏడు కిరణాలు, సూర్యభగవానుడు, మూడు కాలాలలో మూడు రూపాలలో ప్రకాశించే వెలుగుల సారథి సూర్య దామోదరుడు, ప్రతి ఒక్కరికి రథసప్తమి శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ గారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు.

# అచ్చంపేట మార్కెట్లో వేరుశనగకు రికార్డు ధర రూ.11877 వేలు

- రాష్ట్ర చరిత్రలో పెద్ద మొత్తంలో వేరుశనగకు ధరలు

భారతీయ వెలుగు, అచ్చంపేట ఆర్ సి
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంతోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, రైతులు సంతోషంగా జీవిస్తున్నారని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వేరుశనగ పంటకు రికార్డు స్థాయిలో




క్వింటాల్ కు రూ.11,877 ధర పలికిందని తెలిపారు. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని



అన్నారు. రైతులు మార్కెట్ కు తీసుకొచ్చే పంటల్లో రాళ్లు, రప్పలు, కట్టెపుల్లలు, చెత్త లేకుండా శుభ్రంగా తీసుకొస్తే మరింత మెరుగైన ధరలు లభిస్తాయని సూచించారు. ధరలు స్థిరంగా ఉన్నప్పుడే రైతుల కళ్లలో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ రోజు మార్కెట్ కు మొత్తం 458.50 క్వింటాళ్ల వేరుశనగపంట రాగా, అత్యధిక ధర రూ. 11,877, మోడల్ ధర క్వింటాల్ కు రూ.11,407, తక్కువ ధర క్వింటాలుకు రూ.9,669 గా నమోదైంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ నరసింహులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, సూపర్వైజర్లు జహంగీర్, కమరుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల సభ్యులు

## వ్యాపారవేత్తలుగా ఎదగాలి.... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం... శాసనసభ్యులు సంజీవరెడ్డి
- నారాయణఖేడ్ రైతు వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులు, విక్రయాల మేళా ప్రారంభం

సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/భారతీయ వెలుగు/జనవరి 25.
మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు. ఈ మేళా ఈరోజు, రేపు రెండురోజులపాటునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయడమే ఈ మేళా ఉద్దేశమన్నారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా



సంఘాల ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తి దాయకంగా ఉండేలా సేర్ఫ్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు సాగు చేయడం, బోటిక్ నిర్వహణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అయితే మార్కెటింగ్, ప్యాకింగ్, లేబెలింగ్?పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పెరుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియోగించకుండా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్?డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి చెక్ పడుతుందనే 'వీబీజీ-రాంజీ' చట్టంపై కాంగ్రెస్ అక్కసు

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య

భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 25
నూతన వీబీజీ-రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమిషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని, అందుకే ఆ పార్టీ నేతలు ఈ చట్టంపై విషప్రచారం చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య విమర్శించారు. సిరిసిల్లలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నూతన చట్టంపై నిర్వహించిన కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్ విధానాలతో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే



జమ అవుతుండటంతో మధ్యలో నొక్కేయడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అందుకే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దివాలాకోరు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. పనిదినాలను 125 రోజులకు పెంచడం, పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదానమని పేర్కొన్నారు.గ్రామాల రూపురేఖలు మార్చేందుకు మోదీ ప్రభుత్వం 80 శాతం అదనపు బడ్జెట్‌తో ముందుకు వెళ్తోందని చెప్పారు. గ్రామాల్లో గిడ్డంగులు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణాలతో గ్రామాలు వికసిస్తుంటే అది కాంగ్రెస్‌కు ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. రఫేల్ నుంచి రామమందిరం వరకు దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవడమే అజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్, ప్రజల దృష్టిలో నేడు 'యాంటీ నేషనల్ కాంగ్రెస్'గా ముద్ర పడిందని విమర్శించారు.వ్యవసాయ పనిదినాల్లో 60 రోజుల విరామంతో కూలీలకు అదనపు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా రైతులకు కూలీల లభ్యత కూడా పెరుగుతుందని వివరించారు. పని ప్రదేశాల్లోనే వీబీజీ-రాంజీ చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. మండల, జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు, సమావేశాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి అన్నాడి జలపతి రెడ్డి, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ హాకీకి హుజురాబాద్ 'స్టిక్' వారసులు

- రాంచీలో జరిగే టోర్నీకి నలుగురు విద్యార్థుల ఎంపిక

భారతీయ వెలుగు హుజురాబాద్ జనవరి 25
హుజురాబాద్ గడ్డపై హాకీకి ఉన్న సంప్రదాయాన్ని మరోసారి చాటుతూ నలుగురు యువ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన ఈ విద్యార్థులు ప్రతిష్టాత్మక జాతీయ హాకీ టోర్నీలో పాల్గొననున్నట్లు వెల్లడైంది.వనపర్తి జిల్లాలో జనవరి 9, 10, 11 తేదీల్లో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన నిమ్మటూరి లవణీ ప్రియ, ఈ. రిషిక, సాదుల అభినయ్, కె. చరణ్?లు జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారు. లవణీ ప్రియ ఏకశిలా పాఠశాల (సీబీఎస్ఈ)లో పదవ తరగతి చదువుతుండగా, రిషిక ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి, అభినయ్ వివేకవర్ధిని పాఠశాలలో ఎనిమిదవ తరగతి, చరణ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సైనిక్ పాఠశాల, కరీంనగర్?లో తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. ఈ నెల 27 నుంచి జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరగనున్న జాతీయ స్థాయి హాకీ టోర్నీలో రాష్ట్ర జట్టు తరపున వీరు పోటీపడనున్నారు. ఇప్పటికే పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ నైపుణ్యాన్ని చాటేందుకు కృషి చేస్తున్నారు.జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను హుజురాబాద్ హాకీ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు ఘనంగా అభినందించారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, సెక్రటరీ తిరుపతి, జిల్లా హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ గంగిశెట్టి ఉమామహేశ్వర్?తో పాటు పీఈటీ వేముల రవి కుమార్, ఎండి. సజ్జు, భూసారపు శంకర్, సాదుల శ్యామ్ కుమార్, టి. శ్రీనివాస్, మాటూరి రాజేష్, సాయి కృష్ణ, కాయంకంటి రాజేష్, గుడ్డేలుగుల ప్రదీప్, సబ్బని విక్రం, మోటపోతుల విక్రమ్, వినయ్, వంశీ, విపుల్ బన్నీ, రాజ్ కుమార్, మిథున్, మధు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏగశిర ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, దేఖవర్ధిని పాఠశాల ప్రిన్సిపాల్



ప్రసాద్ కూడా అభినందనలు తెలిపారు.

# బావాబామ్మర్దులు ఇసుక అమ్ముకుని వేలకోట్లు దోచుకున్రు

- హరీష్ రావ్, కేటీఆర్లపై మైనంపల్లి హన్మంతరావ్ ధ్వజం

ఉమ్మడి మెదక్ జిల్లా/భారతీయ వెలుగు/జనవరి 25.



బావాబామ్మర్దులు అక్రమంగా ఇసుక అమ్ముకుని వేలకోట్లు దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ పట్టణానికి చెందిన మెదక్ సొసైటీ మాజీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్చింతల నర్సింలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి అంజయ్య తమ అనుచరులతో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాయ గార్డెన్ నుంచి వెంకటేశ్వర గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మైనంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అప్పుడు మంత్రిగా ఉన్న హరీష్ రావ్ హవేలి ఘనపూర్ మండలం సర్ధన వద్ద మంజీరా నది నుంచి, కొల్చారం మండలం కొంగోడ్ వద్ద హల్దీ వాగు నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. ఇసుక దొంగతనం ఎవరు చేశారో మెదక్ ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. ఆయనకు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయన్నారు. హరీష్ రావ్ మెదక్ జిల్లాలో ఇసుక అమ్ముకుంటే, ఆయన బావ మరిది కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో నుంచి పెద్ద మొత్తంలో ఇసుక తరలించి అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. అక్కడి దళితులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగింపజేశారని, దాంతో సంసారానికి పనికి రాకుండా అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ మెదక్ వచ్చి ఎంతో అభివృద్ధి చేశామని చెప్పడాన్ని హన్మంతరావ్ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మెదక్ నుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను సిద్దిపేట తరలించారని, వాటన్నింటిని మళ్లీ మెదక్ తీసుకొస్తేనే ఆయనకు గౌరవిస్తామని, లేకుంటే ఇక్కడ తిరగకుండా అడ్డుకునే పరిస్థితి ఉంటుందన్నారు. హరీష్ రావ్ వెంట ఉన్న వారు కుంబకోణాలకు పాల్పడ్డారని హన్మంతరావ్ ధ్వజమెత్తారు. ఒకాయన సొసైటీని దోచుకున్నారని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే పద్మా రెడ్డి భర్త దేవేందర్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారాన్ని ఉపయోగించి అతనిపై యాక్షన్ లేకుండా అందరిని మ్యానేజ్ చేశారన్నారు. అన్ని కుంబకోణాలు బయట పెడతామని, క్యారెకర్టర్ లేని వారి భాగోతాలు బయటకు తీస్తామన్నారు. కొన్ని నెలల కిందట భారీ వరదలు వచ్చి విపరీతమైన నష్టం జరిగినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ వచ్చి పంట నష్టం పై రివ్యూ చేశారని గుర్తు చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా వరదలు వచ్చినప్పుడు ఇలా స్పందించలేదన్నారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్, తాను కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు సహాయకార్యక్రమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. మెదక్ అభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితిలో వెనుకకు పోమని, రోహిత్ రావ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మెదక్ నియోజకవర్గానికి దాదాపు రూ.200 కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. మెదక్ చర్చి వద్ద అభివృద్ధి పనులకు రూ.29.34 కోట్లు, ఏడుపాయల అభివృద్ధి పనులకు రూ.35 కోట్లు, మెదక్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.80 కోట్లు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో సీనియర్లకు పోటీ చేసే అవకాశం దొరక్క పోతే వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని భరోసా ఇచ్చారు.

## బీర్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు

భారతీయ వెలుగు జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం జనవరి 25



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈమేరకు ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు . జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు. జనవరి 30వ తేదీన స్వామివారి కల్యాణం ఫిబ్రవరి 6వ తేది రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## క్యాడర్ క్యాంప్ ముగింపు

భారతీయ వెలుగు కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా జనవరి :25



సమతా సైనిక్ దళ్ కు100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న తరుణంలో వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో నిర్వహించిన సంస్థ సమతా సైనిక్ దళ్ క్యాడర్ క్యాంప్ సోమవారంతో ముగించనుంది. అంబేద్కర్ యువ జనసంఘం వాంకిడి ఆధ్వర్యంలో నెల 16 నుండి 26 వరకు 10 రోజుల సమతా సైనిక్ దళ్ క్యాడర్ క్యాంప్ ను సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శిక్షణ అధికారి మార్షల్ జెల్లా గోవర్ధన్ గారిచే నిర్వహించడం జరిగింది. గణతంత్రం రోజు ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవము జనవరి 26 రోజున జేత్వన్ బుద్ధ విహార్ వాంకిడి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ మరియు గౌరవ వందనం సమర్పణ ఉదయం 8.00గంటలకు నిర్వహించడం జరుగును. సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్.... 77వ మార్స్ పాస్ట్... మరియు రేపు జరగబోయే గుణ తంత్ర దినోత్సవ వేడుకలలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాలు మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్నామని, సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ కుమార్, మరియు బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్ ముహూర్కర్, బిఎస్ఐ మండల అధ్యక్షులు దుర్గాజి దుర్గే, బిఎస్ఐ మండల ప్రధాన కార్యదర్శి ఉప్రే విజయ్ కుమార్, బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు రోషన్ ఉప్రే, డోంగ్రే రమేష్,శ్యామ్ రావు దుర్గే, సునీల్ కుమార్ దుర్గే, శ్యామ్ రావు, దండోజి దుర్గే, బలవంతరావు ఉప్రే. తదితరులు పాల్గొన్నారు.

## చింతల గట్టు వట్టి వాగు సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న మడే బిక్షపతి



భారతీయ వెలుగు/మేడారం

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భాగంగా ఆదివారం నాడు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చింతల గట్టు వట్టి వాగు జాతరను సందర్శించి సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శనం చేసుకున్నారు ఆదివాసి ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ లు నాడు కాకతీయుల రాజ్యకాంక్షకు వ్యతిరేకంగా ఆదివాసీల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వీరోచితమైన పోరాటం చేసి గాయపడి వనములో ప్రవేశించి కుంకుమ భరణి రూపంలో ఆదివాసీలకు ఆరాధ్య దైవాలుగా మారి వందల సంవత్సరాలైనా ఇప్పటికీ ఆదివాసీలకే కాకుండా యావత్ తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ వంటి భారతదేశంలోని పలు ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రజలకు నేటికీ వారి మహత్యాన్ని తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉన్నారని ప్రజలంతా వారి మహత్యాలను పొందుతూ నేటికీ ఘనంగా జాతరను జరుపుకోవడం చాలా గొప్ప విషయమని భావితరాలకు వారి వీర గాథను మనం తెలియజేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీరితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు రిటైర్డ్ అడ్మినిస్ట్రేషన్స్ ఆఫీసర్ పిన్న కుమారస్వామి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి అడిగే నాగేశ్వరరావు దొర జాతర చైర్మన్ లక్ష్మయ్య తో పాల్గొన్నారు.

## అనారోగ్య కుటుంబాలకు అల్లం బాలకిషోర్ రెడ్డి అండ

భారతీయ వెలుగు: గీసుగొండ



గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను అల్లం బాలకిషోర్ రెడ్డి పరామర్శించి మానవీయ స్పందన చూపించారు. కొంపల్లి రోజారాణి, కొంగర కొమ్మలు, నమిండ్ల కుమారస్వామి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే స్పందించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ అల్లం బాలకిషోర్ రెడ్డి టీమ్ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే, తీవ్ర అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్న నమిండ్ల కుమారస్వామికి అవసరమైన వీల్?చైర్?ను వెంటనే అందజేయించారు. కష్ట సమయంలో రాజకీయాలకు అతీతంగా చూపిన ఈ మానవీయ సేవలు గ్రామ ప్రజల్లో విశేష ప్రశంసలు పొందాయి.

## ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- జమ్మికుంట 16వ వార్డులో కాంగ్రెస్‌కు భారీ బలం

భారతీయ వెలుగు హుజురాబాద్ జనవరి 25



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి భారీ బలం చేకూరింది. డాక్టర్ సురంజన్ ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ సురంజన్ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పార్టీలో చేరిన నాయకులు ప్రశంసలు కురిపించారు. ఆయనను 16వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసాల రామస్వామి అజయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి.

## లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించినా పగడాల

భారతీయ వెలుగు/దామెర



దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన గండు మల్లయ్య,
వచ్చునూరి బతుకమ్మ, చింతం లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజే ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్,మండల ఉపాధ్యక్షులు దామసాని మనోజ్ రెడ్డి, బీజేవైఎం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ముత్యాల రాజశేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు గోగుల సమ్మి రెడ్డి ,గండు పరశురామ్, కోరుకొప్పుల ప్రశాంత్, బూత్ అధ్యక్షులు నూకల రవీందర్, గండు అన్వేష్ , ముత్యాల ఉమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 26 రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు

భారతీయ వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25



జనవరి 26 రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు దేశమంతట త్రివర్ణ పతాకం రెప రెప లాడుతుంది రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుగుతాయి అయితే ఇది మొక్కుబడి కార్యక్రమం కాకూడదు అని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఒక పత్రిక ప్రకటనలు తెలిపారు రాజ్యాంగాన్ని తయారు చేయటానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది రాజ్యాంగం అనేది ప్రతి దేశంలో అత్యున్నత చట్టం దీని ద్వారానే అన్ని వ్యవస్థలు ఏర్పడతాయి అధికారాలు సక్రమి స్తాయి ప్రజలకు సైతం ప్రాథమిక హక్కులు స్వేచ్ఛలు లభిస్తాయి లౌకిక ప్రజా స్వామిక రిపబ్లిక్ గా నిర్మించాలని చెప్పింది, అందరికీ విద్య ఆరోగ్యంతో పాటు మత్తు పదార్థాలు మధ్యాన్ని షేధం వంటి అంశాలు రాజ్యాంగంలో పెద్దలు చేర్చారు, సహజ వనరులు సంపద ప్రజలందరికీ చెందేలా చర్యలు తీసుకోవాలని సూచించింది, రాజ్యాంగం బద్దంగా చట్టబద్ధ గానే అరంచి వేస్తున్న సందర్భాలు నేడు నిత్యం జరుగుతున్నాయి ఆర్టికల్ 21 వ్యక్తి సెక్షను ప్రాణాన్ని చట్టరీత్యా తప్పు ఇతర పద్ధతుల్లో జైలు శిక్ష అనుభ వించేవాళ్లు ఉన్నారు, నేడు ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను మావోయిస్టులను కాల్చి చంపుతున్నారు రాజ్యాంగం కల్పించిన ప్రాణ రక్షణ హక్కు ఆర్టికల్ 21 ఎక్కడ అమ్ములు కావట్లేదు మరోవైపు నేర స్తులతా స్వేచ్ఛగా తప్పించుకొని తిరుగుతున్నారు సందర్భాలు ఉదాహరణలు అనేకం ఉన్నాయి, బాలికపై లైంగిక దాడి కేసులో బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెం గార్ కు శిక్ష పడిన సరేనా సాక్షాధారాలు లేవని విడుదల చేశారు ఇదేమి అన్యాయం అంటే చట్టం ముందు అందరూ సమానం ,కాదన్న మాట అలాగే ఆర్టికల్ 355 ప్రకారం రాష్ట్రాలలో శాంతి భద్రతలు కాపాడటానికి కేంద్రం పారా మిలిటరీ సైనిక బలగాలను మొ హరింప చేయటానికి అవకాశం ఇస్తుంది ఇవాళ ప్రత్యేకించి కాశ్మీర్ మణిపూర్ ఇతర ఈశాన్య భారతం లోనే సైనిక బలగాల ప్రత్యేకంగా అధికారాలు చట్టం ద్వారా అక్కడ ప్రజలు హక్కులను కాపాడాలి రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులని ఇప్పుడున్న పాలకులు కాలరాస్తు న్నారని తెలిపారు

## 2వ వార్డు బీఅర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉమా శంకర్..

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్న

సంగారెడ్డి జిల్లా/ భారతీయ వెలుగు / జనవరి 25/ ఆందోల్ నియోజవర్గం రిపోర్టర్



ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నుండి అశావాహులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉమాశంకర్ బరిలో నిలిచి తన ప్రచారాన్ని కోనసాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకున్నాయని బీఆర్ఎస్ పార్టీ టికేట్ తనకు కాయమని అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అభ్యర్థి ఉమాశంకర్ మాట్లాడుతూ 2 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు సభ్యుల మద్దతుతో విజయం సాధిస్తానన్నారు. వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే జరిగాయాన్ని... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన దాకలాలు లేవని అన్నారు. జర్నలిజం లో తనకు ఉన్న అనుభవంతో అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో తన 2 వ వార్డ్ ని అభివృద్ధి లో నెంబర్ వన్ వార్డ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేసారు.

## వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు

భారతీయ వెలుగు జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం జనవరి 25



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లోని వెంకటాపూర్ గ్రామం లో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు..ఈ సందర్బంగా సర్పంచ్ బిళ్ళకూరి తిరుపతి మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోని,సకాలంలో కంటిని కాపాడుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ బిళ్ళకూరి తిరుపతి, ఉపసర్పంచ్ అల్లం శ్రీనివాస్, వార్డు సభ్యులు అల్లం జగదీష్, బిళ్ళకూరి వేణు, సుద్దాల సురేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇనగాల

భారతీయ వెలుగు/హన్మకొండ




ఆదివారం హనుమకొండ జిల్లా అదాలత్ సెంటర్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు అనుబంధ సంఘాల నాయకులతో కలిసి వరంగల్ కూడా చైర్మన్,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరులు ఓటు హక్కును అప్లై చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. హనుమకొండ హంటర్ రోడ్డులో నూతన వయూర ఓవర్సీస్ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.

## మృత్యువు కుటుంబాలను పరామర్శించిన పగడాల

భారతీయ వెలుగు/ఆత్మకూరు



ఆత్మకూరు మండల్ చౌలపల్లి గ్రామానికి చెందిన అదరసాని శాంతమ్మ గూడప్పాడు గ్రామానికి చెందిన ఎండి ఉస్మాన్ ఇటీవల మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఉప్పుగుల్ల శ్రీకాంత్ రెడ్డి చౌలపల్లి గ్రామ సర్పంచ్ మొరే రాజేశ్వరరావు బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి 6వ వార్డ్ నెంబర్ కుక్క మూడి కిరణ్ బూత్ అధ్యక్షులు యాద కుమారస్వామి బాలరాజు మోరే సునీల్ కుక్కమూడి రాజు రమేష్ ఈసంపల్లి రాజు ఎండి బాషా మియా ఖలీల్ బూత్ అధ్యక్షులు కడబోయిన సునీల్ రెమిడి కార్తీక్ రెడ్డి ఊకంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు తప్పకుండా ఓట్టు హక్కును వినియోగించుకోవాలి

భారతీయ వెలుగు / జనవరి 25 / కోటగిరి,పోతంగల్:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం పోతంగల్ మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తహసీల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో ఓటు నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమై మండల కేంద్రంలోని ప్రధాన వీధుల ద్వారా బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది, ప్రజలు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. 18సం,, నిండిన యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య, హనుమన్లు,నయాబ్ తాసిల్దార్ హజీజ్ ఆర్ ఐ సయ్యద్ హుస్సేన్ గ్రామపంచాయతీ కార్యదర్శి యాదవ్ మరియు అంగన్వాడీ టీచర్లు జయశ్రీ, విజయ, ప్రమీల, జూనియర్ అసిస్టెంట్లు భూషణ్, వెంకటేష్, ముజాహిద్, మరియు పోలీసు బృందం, జి పి ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మా ఊరి రహదారికి మోక్షం ఎప్పుడు : గ్రామ ప్రజలు

- కల్వర్టు నిర్మించాలని గ్రామస్తుల విన్నపం

భారతీయ వెలుగు, అచ్చంపేట



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామస్తుల రవాణా కష్టాలు అరణ్యారాధనగా మారాయి. చేదురుబాయి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ రహదారిపై కల్వర్టు లేకపోవడంతో వర్షాకాలంతోపాటు అన్ని కాలాల్లో ప్రయాణం కొనసాగించడం ఇబ్బందికరంగా అయింది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాల రాకపోకలు సాగించడం ప్రాణ సంకటంగా మారింది. ఎంతమంది సర్పంచులు మారిన ఎంత మంది అధికారులు మారిన రోడ్డు పరిస్థితి మాత్రం మారడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో చాలా ప్రమాదాలు జరిగాయి. అలాంటి ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని నిధులు మంజూరు చేయించి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

## ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భారతీయ వెలుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 25

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం (ఈరోజు) జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో బి ఎల్ ఓ లకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే విధంగా బూత్ లెవెల్ అధికారులు రూపొందించిన అందమైన ముగ్గులు అందరి మన్ననలు పొందాయన్నారు. అదేవిధంగా జాతీయ



ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. చిన్న వయసులోనే ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగగలరని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు)కు అవసరమైన కిట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఎలక్టోరల్ అధికారులుగా ఎంపికైన తాసిల్దార్లు, జిల్లా మాస్టర్ ట్రైనర్ కు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లను ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహనను మరింత పెంచాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, తాసిల్దార్లు పుల్లయ్య, ధార ప్రసాద్, ఎన్నికల జిల్లా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు విద్యార్థులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహర్ సమాజ ఏకత సభ

భారతీయ వెలుగు కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా జనవరి:25

కొమురం భీం జిల్లాలో మహార్ సమాజం ఏకతా కొరకు మహార్ ప్రజా ప్రతినిధుల సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో కొమురం భీం జిల్లాలో ఇటీవల సర్పంచులుగా 19 మంది. ఉపసర్పంచులుగా 36 మంది వార్డ్ మెంబర్లుగా 156 మంది. ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం జరిగినది. కుంరం భీం జిల్లాలో మహార్ సమాజము దాదాపు 40 శాతం మంది ప్రజలు. ప్రతి ఊర్లో మెజార్టీ ప్రజలు. గౌతమ బుద్ధుని శాంతి మార్గాన. అంబేద్కర్ గారి ఆలోచనల ప్రకారం. చైతన్యవంతమై నవ సమాజం కొరకు ఆలోచిస్తూ ముందుకు వెళుతున్నారు. గత దశాబ్ద కాలంగా అనేకమంది ఉన్నత చదువులలో రాణిస్తూ డాక్టర్లుగా. ఇంజనీర్లుగా. గ్రూప్ ఉద్యోగాల్లోనూ మరియు యుపిఎస్సి కలెక్టర్లు గాను ఉన్నత స్థానంలో చేరుతున్నారు. ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక. రాష్ట్ర. దేశ. విదేశాల్లో పేరుగాంచిన అనేక యూనివర్సిటీలో పై చదువుల కొరకు వెళ్లి ఆదర్శంగా నిలుస్తున్నారు. అనేకమంది ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ప్రాంతంలో మహార్ సమాజం 40 శాతం ప్రజలు ఉన్నారు. ఈ 40 శాతం మంది ప్రజలు ఏకతాటిపై వస్తే భవిష్యత్తులో రాజకీయ అధికారం దక్కించుకోవాలనే ప్రణాళికలతో సమాజాన్ని చైతన్యవంతులను చేస్తూ ఏకతాటిపై తీసుకువస్తూ ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాన్ని చేరే అవకాశాలు దగ్గరలోనే ఉన్నాయి అనుటలో అతిశయోక్తి లేదు. అసెంబ్లీలో మన సమాజం నుండి.



మన ప్రాంతం నుండి. మన వ్యక్తి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించినప్పుడే మన లక్ష్యాన్ని పూర్తి చేసిన వారమవుతాం. అప్పటివరకు మన ప్రయత్నాలు మనం చేస్తూ ముందుకు సాగుదాం .

జిల్లా స్థాయి మహార్ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించుటలో ప్రధాన భూమిక పోషించిన జాడీ. శ్యామ్ రావు దాదా కి మరియు అంబేద్కరిస్ట్ రామ్ చందర్ దాదా కి ఈ కార్యక్రమము ఇంత ఘనంగా నిర్వహించుటలో ఆర్థిక సహకారాన్ని అందించిన. వారి అమూల్యమైన సమయాన్ని కేటాయించిన. ప్రతీ మహార్ కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి హాజరైన సుమారు 500 మందికీ. 100 కేజీల చికెన్ మరియు 100 కిలోల బియ్యం అందించిన మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాన వ క్తగా రాజ్యాంగ పరిరక్షణ జాతీయ అధ్యక్షులు రేంజర్ల రాజేష్ కి మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అంబేద్కర్ గారు చెప్పినట్లు రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం కొమురం భీం జిల్లాలో మహార్ సమాజమంతా ఏకతతో ముందుండి నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్ణయించుకుని. ముందుకు వెళితే. అనుకొన్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చు అని తెలుపుతూ. అందరికీ ప్రత్యేక జై భీములు మేడి. మేడి చరణ్ దాస్ అంబేద్కర్ రిస్ట్ ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## నందిగామ లో సుజనా ఫౌండేషన్ ను సందర్శించిన వన్ బిలియన్ లిటరేట్స్ నిర్వాహకురాలు సుధ

భారతీయ వెలుగు న్యూస్ నందిగామ

సుజనా ఫౌండేషన్ సేవలు సాధారణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వన్ బిలియన్ లిటరేట్స్ నిర్వాహకురాలు సుధ అన్నారు ఎన్టీఆర్ జిల్లా నందిగామ రైతుపేట లో స్థానిక సుజనా ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యాలయాన్ని ఆమె ఉపాధ్యాయుల తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ సేవలు సాధారణ మహిళలకు కంప్యూటర్ శిక్షణ ద్వారా ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ కో - ఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ రామ కిషోర్ హరీష్ విరజ కోమలి జ్యోతి తదితర శిక్షణ పొందే మహిళలు పాల్గొన్నారు



## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓటర్ అవగాహన కార్యక్రమం

భారతీయ వెలుగు గీసుగొండ



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రగతి మండల సమైక్య కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమైక్య అధ్యక్షురాలు గట్టు రాధిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. ఓటును హక్కుతో పాటు విధి, బాధ్యతగా భావించినప్పుడే ప్రజాస్వామ్యంలో పౌరుల ఓటు క్రియాశీలకమవుతుందని ఆయన అన్నారు. పారదర్శక ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతి ఓటరు జవాబుదారిగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘ సభ్యులు "ఇందిరా మహిళా శక్తి -- ఓటర్ శక్తి" అనే నినాదంతో మానవహారం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమైక్య ఓబి సభ్యులు శారద, శిల్ప, పద్మావతి, రజిత, జయంతికతో పాటు సీఆర్పీలు కవిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## దళిత నేతపై అధికార దౌర్జన్యం

- అండగా నిలుస్తాం: కేటీఆర్



భారతీయ వెలుగు: వరంగల్

వరంగల్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు, దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్?పై అధికార పక్షం రాజకీయ కక్షతో అక్రమ చర్యలకు పాల్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రంగా మండిపడ్డారు. భద్రకాళి ఆలయం సమీపంలోని ప్రైవేట్ స్థలంలో నివాసం, వ్యాపార అవసరాల కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు కూల్చివేయడం అధికార దౌర్జన్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ట్రేడ్ లైసెన్స్, లీజ్ అగ్రిమెంట్, కరెంట్ బిల్లులు వంటి అన్ని చట్టబద్ధ ఆధారాలు ఉన్నప్పటికీ ఈ విధ్వంసం జరిగిందని సదాంత్ వాపోయారు. బీఆర్ఎస్‌లో క్రియాశీలంగా పనిచేస్తున్న కారణంగానే స్థానిక ఎమ్మెల్యే, మేయర్ ఒత్తిడితో ఈ చర్యలు చేపట్టారని ఆరోపించారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, దళిత కార్యకర్తను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ అన్నారు. బాధితుడి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాడుతుందని, సదాంత్?కు పూర్తి అండగా నిలుస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గొంగులూరు కట్ట మైసమ్మ. ముళ్ళ చెట్లను. శుభ్రపరచడం జరిగింది

సంగారెడ్డి జిల్లా/పుల్కల్ మండలం/భారతీయ వెలుగు జనవరి 25.



గొంగ్లూర్ గ్రామ కట్ట మైసమ్మకు కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమం పూర్తి చేసిన అనంతరం చుట్టుపక్కల ఉన్నటువంటి చెత్త చేదారాన్ని , అక్కడే పడి ఉన్న చెట్టు కొమ్మలను జేసీబీ మరియు డోజర్ తో క్లీన్ చేయించడం జరిగింది.

గ్రామంలో కొంతమందిమి మా సొంత నిర్ణయంతో, సొంత డబ్బులతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు అందరు సహకరించగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పుట్టి. కిష్టయ్య, పల్లె కిష్టయ్య, సున్నపు రాములు, ఆలూరి బ్రహ్మానందరెడ్డి, జోగు కుమార్, పల్లె సూర్య కిరణ్, చాకలి నర్సింలు, పల్లె చంద్ర కిరణ్, రాంసాని శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ కుమ్మరి గోవర్ధన్, గౌండ్ల రమేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సువెన్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ .

సంగారెడ్డి జిల్లా/పటాన్చెరు/భారతీయ వెలుగు/జనవరి 25. గజేందర్ రిపోర్టర్



పటాన్చెరు పారిశ్రామిక వాడ పాశమైలారంలోని సెవెన్ ఫార్మా లిమిటెడ్ ధర్నా కార్యక్రమంలో పాల్గొని, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం బలమైన సంఘీభావం తెలిపారు. గతంలో రాజు గారి నేతృత్వంలో లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ఇన్స్పెక్షన్ అనంతరం సూచించిన పలు ముఖ్యమైన అంశాలను యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంపై ఆందోళన వ్యక్తమైంది.

- 144 మంది కార్మికులను ఇప్పటికీ పర్మినెంట్ చేయకుండా ఉంచడం.
- కనీస వేతన చట్టం అమలు చేయకపోవడం.
- కార్మికులకు సరైన సర్వీస్ రూల్స్, ఐడీ కార్డులు, సెలవులు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించకపోవడం.
- భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం.
- గతంలో ఇచ్చిన సమ్మె నోటీసులను పట్టించుకోకపోవడం.

ఈ సమస్యలపై కార్మిక కర్షక కాంగ్రెస్ (ఖఖజ) కాంగ్రెస్ అనుబంధం సంఘం ట్రేడ్ యూనియన్ నాయకులు రాజు ముదిరాజు గారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించగా, దీనికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కావాలని కార్మిక సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మాద్రి పృథ్వీరాజ్ గారు, బీఆర్ఎస్ పార్టీ తరపున ధర్నాలో పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలను గౌరవ మంత్రి హరీష్ రావు గారి దృష్టికి మెమోరాండం ద్వారా తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి మద్దతుగా నిలిచిన పృథ్వీరాజ్ గారు.

# స్థానిక మాణిక్ ప్రభు మందిరంలో బాల బాలికలు సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు

సంగారెడ్డి జిల్లా/ భారతీయ వెలుగు/ జనవరి 25/ ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్



జోగిపేట లోని మాణిక్య ప్రభు మందిరంలో రమణ పంతులు ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి మాత కు ప్రత్యేక పూజలు బాలబాలికలతో నిర్వహించడం జరిగింది ఇందులో 13 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్న బాలబాలికలకు తో ప్రత్యేక పూజలు నిర్వహించినారు నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో జోగిపేట లోని బాలబాలికలు 50 మంది వరకు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక మాణిక్య ప్రభు మందిరంలో భక్తులు పాల్గొన్నారు తదన అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదము కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు

# ఘనంగా వెలగటూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



భారతీయ వెలుగు జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం జనవరి 25

జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు పీసీసీ మెంబర్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు అంతకుముందు శైలేందర్ రెడ్డి కోటిలింగాల ఆలయం కు వెళ్లి శ్రీ పార్వతి కోటేశ్వర స్వామిని దర్శించుకోగా ఆలయ పూజారులు శైలేందర్ రెడ్డి చే ప్రత్యేక పూజలు అభిషేకం జరిపించి ఆశీర్వదించారు అనంతరం ఆలయ చైర్మన్ పూదరి రమేష్ స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి గుమ్ముల వెంకటేష్ గాజుల విజయ్ మెరుగు మురళి గౌడ్ గంధ్ర శ్రీకాంత్ రావు సందీప్ రెడ్డి పాసిగామ రమేష్ బందెల ఉదయ్ గౌడ్ నరేష్ వెలుగటూర్ ఎండపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్ ఎస్ కె మహిళ చిట్టి గ్రూప్ ఆత్మీయ సమ్మేళనం

- మగువలు అన్నింట్లో రాణిస్తున్నారు..
- అత్తమామలు, కుటుంబ సభ్యులను గౌరవించాలి..
- క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో..

ఆర్మూర్, భారతీయ వెలుగు జనవరి (25)



ఆర్మూర్ లోని క్షత్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో క్షత్రియ మహిళా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమని క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్జాపూర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం క్షత్రియ మహిళా మండలి సమ్మేళనం కన్వీనర్లు సంగీత ఖందేశ్, ఘటడి స్వాతి ఆధ్వర్యంలో క్షత్రియ మహిళల సమ్మేళనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ క్షత్రియ మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా రాజకీయాలలో రాణించి పేరు సంపాదించాలని చెప్పారు. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమన్నారు. క్షత్రియ సమాజ్ మహిళలు ఆత్మీయ సమ్మేళనాన్ని చక్కగా నిర్వహించారని ప్రశంసించారు. క్షత్రియ మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించడం ఆకట్టుకుందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని క్షత్రియ సమాజ్ వారు సైతం మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పండిత్ వినీత పవన్,క్షత్రియ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ లో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. సమాజ్ లో మహిళలకు గౌరవం ఇవ్వడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, రాష్ట్ర సమాజ్ సలహాదారులు అల్జాపూర్ లక్ష్మీనారాయణ, యువజన సమాజ్ కార్యదర్శి దుమాని నీరజ్, మాజీ ఉపాధ్యక్షులు జెస్సు ఆనంద్, పాన్ శ్రీనివాస్, డీజే దయానంద్, సాత్ పుతే శ్రీనివాస్, విద్య ప్రవీణ్, గటడి అరుణ్, గుజరాతి మోహన్, గటడి శ్రీనివాస్, మహిళా మండలి సభ్యులు డీజే సులోచన, అల్జాపూర్ రాజ సులోచన, సాత్ పుతే మంజుల, బారడ్ రమాదేవి, ఘటడి జయశ్రీ, గుజరాతి లక్ష్మి, మమత, సాత్ పుతే రూప, పవార్ అంబికా, బొచ్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్య సేవలకు ఆర్.ఎం.పి డాక్టర్ గంధం నాగరాజు గౌడ్ కు జాతీయ పురస్కారం

- నాగరాజుకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం ప్రధానం చేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హాస్య నటుడు సదానందం...

భారతీయ వెలుగు నర్సంపేట ప్రతినిధి:




చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామానికి చెందిన గంధం నాగరాజు గౌడ్ కు గ్రామీణ వైద్య సేవలకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ జాతీయ పురస్కార ప్రధానం దక్కింది. ఆదివారం వరంగల్ వేదికగా తెలుగు వెలుగు సాహితీ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించిన సభకి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హాస్య నటుడు సదానందం ఈ అవార్డును ప్రధానం చేశారు. గంధం నాగరాజు గ్రామీణ వైద్య రంగంలో కరోనా సమయం నుండి కోనాపురం గ్రామ అలాగే చుట్టుపక్కల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు అందించారు. తన తండ్రి గంధం వీరభద్రయ్య చూపించిన డాక్టర్ వృత్తినే తన వృత్తిగా ఎంచుకుని గత తొమ్మిది సంవత్సరాలుగా వారి ఆశయం మేరకు సేవ అందిస్తున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఆర్ఎంపి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అవార్డు ప్రధానం చేసిన ముఖ్య అతిథులకు, తెలుగు వెలుగు సాహితీ జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజుకు ఈ జాతీయ పురస్కారం రావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా కృష్ణాజిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు ముఖ్య అతిథిగా నందిగామ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్ హాజరయ్యారు

భారతీయ వెలుగు న్యూస్ నందిగామ



కృష్ణా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరులపాడు మండలంలోని పొన్నవరం గ్రామంలో గల ఏకత్వా పాఠశాలలో సబ్ జూనియర్ బాల బాలికల షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు ఘనంగా నిర్వహించినట్లు జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 150 మంది బాల బాలికలు హాజరువగా ముఖ్య అతిథిగా నందిగామ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్ హాజరయ్యారు ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆట పాటలు కూడా చాలా అవసరం అని అన్నారు ప్రతి విద్యార్థి కూడా క్రమశిక్షణతో మెలగాలని అప్పుడు ఎటువంటి విద్యనైనా సులువుగా పొందవచ్చని అన్నారు అనంతరం అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి విజయ్ గోగులమూడి మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చే గుర్తించబడటం ఎంతో సంతోషకరమని తద్వారా షూటింగ్ బాల్ క్రీడాకారులు ఉన్నత విద్యా ఉద్యోగావకాశాలను పొందవచ్చని హర్షం వ్యక్తం చేసారు అలాగే ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు పలనాడు జిల్లాలోని సత్తెనపల్లి లో ఫిబ్రవరి 14, 15 వ తేదీలలో జరగబోయే 9వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిత్యం వహిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ముమ్మరంగా వివిధ అభివృద్ధి పనులు

- 80 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు
- మీడియా సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..

భారతీయ వెలుగు నర్సంపేట ప్రతినిధి: కూస సుదర్శన్



నర్సంపేట: నియోజకవర్గంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నేడు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మేము చేస్తున్న అభివృద్ధి పనులు వారే తెచ్చామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారని, సాధారణ ఎలక్షన్ లకు పది రోజులు మందు జీవో తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే తగిన గుణపాఠం ప్రజలు చెప్పారని, అయినా వారికి బుద్ధి రాలేదని అన్నారు. పట్టణంలో 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు వివిధ దశలల్లో ఉన్నాయని, వారి హయాంలో 10 సంవత్సరాల్లో ఒక్క ఇల్లు ఐనా కట్టించారా అని అన్నారు. నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు ఇచ్చామని, గత ప్రభుత్వంలో కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీ నెల జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీసుకు వచ్చారని, అయిన కూడా నేడు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మీటింగ్ లా...!

- అనుమతులేలా ఇస్తారు..?



భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 25

అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయితే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగుతుంది. ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది. అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు. ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యలపై నమోదు చేయడం జరుగుతుంది. ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131